www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 87 మంగళవారం, ఆగస్టు 11, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# సాగర్‌లో ముగిసిన వరుణయాగం

- పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు
- వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు






**నాగార్జునసాగర్,ఆగస్టు 10 :** రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో మిగతా2లో...



# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

## - కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 10 :** దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణ మని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీ నాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పత కాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని లవ్లీనా మిగతా2లో...



# గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

## 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యం లక్ష్యం

## అమెరికా పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్,ఆగస్టు 10 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీలోని గోల్డ్‌మన్ స్కూల్ మిగతా2లో...

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్టంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ,ఆగస్టు 10 :** పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' మిగతా2లో...




# తెలంగాణ కోసమే బతికిన పెద్ది

- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటిఆర్ వెల్లడి

**నర్సంపేట,ఆగస్టు 10 :** ఎంతకాలం బతికి నం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితమే అందుకు ఉదాహరణ అన్నారు. మిగతా2లో...



# బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

- రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది
- స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న
- సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 10 :** తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే, పాపన్న పోరాడి రాజ య్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మిగతా2లో...

# ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు

- ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ
- భూభారతితో రైతులకు భరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి
- హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం



**హనుమకొండ,ఆగస్టు 10 :** రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో

మిగతా2లో...

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

## - రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు






# రిఫార్మ్ ఉత్సవ్‌పై కార్యాచరణ

## - ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,ఆగస్టు 10 :** భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి డా. టి.వి. సోమనాథన్ సోమవారం అన్ని రాష్ట్రాలప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...

# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే... గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించక పోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని 'ఇండియా ఎనర్జీ ,క్లైమేట్ సెంటర్'ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగాన గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్ ప్రణాళికలపై లోతుగా చర్చించారు. భారతదేశం నిర్దేశించుకున్న 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యా న్ని అందుకునేందుకు అవసరమైన వ్యూహాలు, తగ్గుతున్న శుద్ధ సాంకేతికత ఖర్చులు తెచ్చిపెడుతున్న నూతన అవకాశాలను ఈ సమావేశంలో పరిశీలిం చారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల సమన్వయం , సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన మార్గాలపై పరిశోధకులు, అధికారులతో డిప్యూటీ సీఎం విస్తృతంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన వినూత్న పునరుత్పాదక ఇంధన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానం ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా ఇతర పునరుత్పాదక సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోలార్ ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టడం, పీఎం-కుసుమ్ పథకం ద్వారా అన్నదాతలకు స్వచ్ఛ ఇంధనాన్ని అందించడం వంటి ప్రజాకేంద్రిత నమూనాలు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నాయి. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్-టెక్ పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు.సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా రాష్ట్ర ఇంధన రంగానుభవాలను ఉపయోగించుకుని తెలంగాణలో సరికొత్త ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాలని ఈ భేటీలో నిర్ణయిం చారు. విద్యుత్, రవాణా, పారిశ్రామిక , వాతావరణ స్థిరత్వ రంగాలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టడం, విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఇంధన భద్రతను, ఆర్థిక పోటీతత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు యూసీ బర్కీ ప్రతినిధులతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణ కోసమే బతికిన పెద్ది

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు.లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శనమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆర్ఎస్ కేటీఆర్ అన్నారు. ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోందని చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ ఎత్తున నిర్వహించేవారు. ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం. ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచినా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు. నర్సంపేటలో నిర్మించే మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతాం. ఆయన కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా సాగిన పోరాటం, తెలంగాణ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే గా పెద్ది చేసిన శాశ్వత పనులపై చేసిన డాక్యుమెంట్ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. డాక్యుమెంటరీ చూసి పెద్ది భార్య స్వప్న కన్నీరుమున్నీరైంది. కార్యక్రమంలో శాసన మండలి విపక్షనేత సిరికొండ, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, గండ్ర సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ కులం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పేర్కొన్నారు. ఎవరినీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌడ్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాతం ఉపాధ్యక్ష పదవులను బీసీలకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

# ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, కనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమ కొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయా త్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

# రిఫార్మ్ ఉత్సవ్‌పై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదించిన 'రిఫార్మ్ ఉత్సవ్ కార్యక్రమం అమలు, కార్యాచరణపై రాష్ట్రాలకు వివరించారు. అక్టోబర్ 2026 నుంచి రిఫార్మ్ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కేబినెట్ కార్యదర్శి తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను సేకరించి, వాటిని ఆచరణాత్మక సంస్కరణలుగా మార్చి, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రిఫార్మ్ ఉత్సవ్‌ను మూడు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి దశగా ఆగస్టు-సెప్టెంబర్ 2026లో సన్నాహక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు, అధికారుల సెన్సిటైజేషన్, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు ఉంటాయి. రెండో దశ అక్టోబర్-డిసెంబర్ 2026లో రిఫార్మ్ ఉత్సవ్గా నిర్వహించనున్నారు. ఇందులో జన్ మంథన్ కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి 31 వరకు, విమర్శ్ జన్ సమాధాన్ కార్యక్రమాలు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 30 వరకు నిర్వహించి, త్వరితగతిన అమలు చేయగల సంస్కరణలు, మధ్యకాలిక సంస్కరణలపై దృష్టి సారించనున్నారు. సంకల్ప సిద్ధి కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 20 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నారు. మూడో దశగా డిసెంబర్ 28, 2026 నుంచి తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ఇందులో నిర్మాణాత్మక సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ, తదుపరి చర్యలు మరియు సమర్పణ ఉంటాయి. రిఫార్మ్ ఉత్సవ్ అమలుకు ప్రతి రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన స్టేట్ కోఆర్డినేటివ్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు స్టేట్ నోడల్ ఆఫీసర్ ను, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు నవీన్ మిట్టల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

**హైదరాబాద్,ఆగస్టు 10:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

# సాగర్‌లో ముగిసిన వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.

# మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

- నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా
- మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు 10 :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు.

వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం. క్యూర్‌పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం. ఆ తర్వాత ఉద్యమాలు ఉద్ధృతం చేస్తాం. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని రెండేళ్ల తర్వాత తప్పకుండా మారుస్తారు. ఎస్ఐఆర్ పక్రియ ముగిసిన తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటున్నాం. ఇథనాల్‌తో వాహనాల ఇంజిన్‌లు పాడైపోతాయని ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు అన్నారు.

# “రెండు రోజుల్లో మరమ్మతు” అన్న హామీ ఇచ్చి 2 నెలలు

- సర్పంచ్ నిర్లక్ష్యంతో మెద్దుల గూడెం అంబేద్కర్ కాలనీలో త్రాగు నీటి కటకట
- 40 కుటుంబాలు గుండ్ల వాగును ఆశ్రయిస్తున్న దుస్థితి



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9( పీపుల్స్ న్యూస్)**
పసర గ్రామ పంచాయతీ పరిధిలోని మెద్దుల గూడెం 14వ వార్డ్ అంబేద్కర్ కాలనీ లో గత రెండు నెలలుగా త్రాగు నీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. సర్పంచ్ నిర్లక్ష్యంతో 40 కుటుంబాలు నిత్యం అవస్థలు పడుతున్నాయి.గతంలో వార్తాపత్రికలో కథనం రావడంతో బోరు ప్రెస్సింగ్ చేసి రెండు నెలలు నేటికీ గడుస్తున్నాయి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చిన సర్పంచ్, ఆ తర్వాత పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



రోజుకు 10 నిమిషాలు మాత్రమే నీరు

ఈ విషయమై అంబేద్కర్ కాలనీ వాసులు పేరాల వెంకటేష్, బరిగల ప్రశాంత్ మాట్లాడుతూ, “నల్లల ద్వారా రోజుకు 5 నుంచి 10 నిమిషాలు మాత్రమే త్రాగు నీరు వస్తోంది. అది కూడా సరిపోవడం లేదు. బట్టలు పిండుకోవాలంటే గుండ్ల వాగుకు వెళ్లాల్సి వస్తోంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో దాదాపు 40 కుటుంబాలు ఉంటున్నా కనీస త్రాగునీటి సదుపాయం కల్పించడం లేదని ఆరోపించారు.

**వార్డు సభ్యురాలి వివరణ**

14వ వార్డు సభ్యురాలిని చరవాణి ద్వారా వివరణ కోరగా, సర్పంచ్ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లాను ఎస్టిమేట్ వేసి పై అధికారులకు పంపించామని అన్నారు” ఆ క్రమంలో వెంకటేష్ శ్రీకాంత్ వార్డు మెంబర్ దృష్టికి మాకు ప్రతిరోజు మిషన్ భగీరథ నీరు ఐదు నుంచి పది నిమిషాలు మాత్రమే వస్తున్నాయని అన్నారు వార్డు సభ్యురాలు త్రాగునీరు అందించేలాగా కృషి చేస్తానని ఆమె అన్నారుతక్షణం త్రాగు నీరు అందించాలి - గ్రామస్తుల డిమాండ్”ఎన్నికల ముందు ఇంటింటికి నీరు ఇస్తామన్నారు. ఇప్పుడు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వడం లేదు. వెంటనే బోరు మరమ్మతులు చేసి 40 కుటుంబాలకు తాగునీరు అందించాలి” అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు, పాలకవర్గం ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని అంబేద్కర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా కృష్ణారెడ్డిపేట్ గ్రామ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు!

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు..



**అమీన్పూర్ ఆగస్టు 10**
అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో కనులపండువగా జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇంటా పండుగ కళ ఉట్టిపడగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర వేడుకల్లో ముఖ్య అతిథులుగా యువ నాయకుడు దొంతి పెంటేష్ ముదిరాజ్, చీమలదారి కృష్ణ, గోపి, రాజశేఖర్, నీరుడు ఆనంద్ తదితరులు వికసించిన వదనాలతో, భక్తిభావంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరిక్షేమం కోసం మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామస్తులు మరియు అతిథుల మాటల్లో:ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మరియు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...”మా కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మా ఆనవాయితీ. గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఏకమై, అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం మా గ్రామం యొక్క ప్రత్యేకత. అమ్మవారి కృపతో మా గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా, పాడిపంటలతో, ఎలాంటి ఆపదలు లేకుండా ప్రశాంతంగా వర్ధిల్లుతుంది. ఈ పవిత్ర వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు అందరూ కలిసికట్టుగా పాల్గొని పండుగను విజయవంతం చేయడం ఎంతో సంతోషకరం.” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు తలలపై బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పస్రా ఆవరణలో ధర్మ టీచర్స్ యూనిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9 ( పీపుల్స్ న్యూస్)**
ఈనెల 26వ తేదీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదులో ధర్మ టీచర్స్ యూనిటీ ఆధ్వర్యంలో జరగబోయే మహా విద్యా సదస్సుకు ములుగు జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కో కన్వీనర్ దామెర ఉపేందర్ పిలుపునిచ్చారు ములుగు జిల్లా లోని గిరిజన ఆదివాసి టీచర్లు అగ్రవర్ణ ఉపాధ్యాయ సంఘాలలో సభ్యులుగా మాత్రమే కొనసాగుతూ మీ సమయము, డబ్బు ప్రతిభా ను వ్యర్థం చేసుకోవద్దని హితవు పలికారు బీసీ ఎస్సీ ఎస్టీ టీచర్ల శ్రమను దోచుకుంటు న్న గుర్తింపు పొందిన కమ్మ,రెడ్డి,వెలమ బ్రాహ్మను ల సంఘాలలో కొనసాగ వద్దని పూలే అంబేద్కర్ సాహు జి మహారాజ్ ఆశయాల కనుగుణంగా రెండున్నర సంవత్సరాల కింద ఏర్పడిన ధర్మా టీచర్స్ యూనిటీలో సభ్యత్వం స్వీకరించి నాయకత్వాన్ని చేపట్టాలని కోరారు తెలంగాణ విద్యారంగము సంక్షోభ నివారణకు, విద్యను ప్రజాస్వామీకరించాలని ధర్మ టీచర్స్ యూనిటీ కోరుకుంటున్నారని 75 ఏళ్ల స్వాతంత్రం దేశంలో రాష్ట్రంలో ఇంకా అనేక అసమానతలు కొనసాగుతున్నా యని ముఖ్యంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ విద్యా విధానం శాస్త్రీయంగా సమీక్షించబడలేదని అందుకనే గిరిజన ఆదివాసి మరియు బహుజన టీచర్లు అంతా కూడా తక్షణమే వారి వారి సంఘాలకు రాజీనామా చేసి ధర్మ టీచర్స్ యూనిటీ లో గొప్ప నాయకులుగా పనిచేసే రాణించాలని కోరారు ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీ బుధవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయుటలో ములుగు జిల్లా నుండి పది మండలాల నుండి అధిక సంఖ్యలో బీసీ ఎస్సీ ఎస్టీ టీచర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ధర్మా టీచర్స్ యూనిటీ రాష్ట్ర కోకన్వీనర్ దామెర ఉపేందర్ గౌరవ సలహాదారులు వాసం కుమారస్వామి ఆదివాసీ మల్యాల మనోహర్ ఆదివాసీ గొర్రెపాటి తరుణ్ గొంది రామచందర్ ఆదివాసీ ఎస్ ఏ ఇంగ్లీష్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాజెక్ట్ నగర్ ఆలం పద్మావతి ఆదివాసీ స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పాల్గొన్నారు

# ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు, ఆగస్టు 10:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ‘ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ-అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం-ఆధారిత ఫ్రేమ్ వర్కులపై ఒక సమగ్ర అధ్యయనం’ చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సిద్ధాంత వ్యాసం, భారీ-స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్-అవేర్ రౌటింగ్, నెట్ వర్కు పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు.ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ-ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్-లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్-ఫాగ్-క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్కు జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు.ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తపరిచారు.డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న మంత్రి దనసరి అనసూయ సీతక్క







ప్రత్యేక పూజలు నిర్వహించి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, ఆలయ పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులతో పాటు ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న నూతన క్యూ లైన్ ఏర్పాటుకు అవసరమైన అంశాలను పరిశీలించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9 (పీపుల్స్ న్యూస్)



# పాపన్నపేటలో ‘హర్ ఘర్ తిరంగా’ సన్నాహక సమావేశం

- వివిధ మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం



**పాపన్నపేట,ఆగస్టు,10, )**
రాష్ట్ర, జిల్లా బీజేపీ శాఖల ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం కొత్తపల్లిలో ‘హర్ ఘర్ తిరంగా’ సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్ చేతుల మీదుగా బీజేపీ వివిధ మోర్చాల నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మన్నె సుమలత, ఓబీసీ మోర్చాకు వడ్ల బాగేష్, యువ మోర్చాకు కేరూరి జగదీష్, కిసాన్ మోర్చాకు జిన్నా గోపాల్, ఎస్సీ మోర్చాకు బాబు, ఎస్టీ మోర్చాకు పాతలోత్ వెంకట్ నాయక్‌లను నియమించారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆగస్టు 12న పాపన్నపేటలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళవారం,
ఆగస్టు 11, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కొత్తపల్లి బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు ఎప్పుడు?

**- వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి..లేకుంటే భారీ ధర్నా**

**- ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి:పద్మా దేవేందర్‌రెడ్డి**





**పాపన్నపేట,ఆగస్టు,10**

మెదక్--బొడ్మెట్‌పల్లి ప్రధాన మార్గంలోని కొత్తపల్లి వద్ద బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించి, వాహనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.40 కోట్లతో బ్రిడ్జి నిర్మించినప్పటికీ అప్రోచ్ రోడ్డు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.వారం రోజుల్లోగా అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.ప్రతిపక్షాలను విమర్శించడం మానుకుని ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి..

**- పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే--ఐజేయూ సమావేశం**

**- సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి**

**రామచంద్రపురం ఆగస్టు 10:**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# ఏఎంసీడైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు**



**చేగుంట, ఆగస్టు 10**

చేగుంట ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్టాలిన్ నర్సింలు గారిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రజనకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, స్టాలిన్ నర్సింలు రైతులకు, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, ఏఎంసీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు, మొజామిల్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన

**● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9 ( పీపుల్స్ న్యూస్)**

నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, పైలాన్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు.సోమవారం మంత్రి అనసూయ సీతక్క నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఘట్టమ్మ వద్ద నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పైలాన్ నిర్మాణ పురోగతిని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పార్కింగ్, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు సందర్శకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి,సంపత్ రావు గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

















**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9 (పీపుల్స్ న్యూస్)**

మేడారం: ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం వనదేవతలను దర్శించుకోనున్న నేపథ్యంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క మేడారంలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావ్, డిపిఓ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెలూహా నుంచి ‘అర్థ సూత్రం’

**--- ఏఐ ఆధారిత వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదిక**

**బెంగళూరు,ఆగస్టు,10,**

బెంగళూరుకు చెందిన ఏఐ ఆధారిత జ్యోతిష్య వేదిక మెలూహా ‘అర్థ సూత్రం’ పేరుతో వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదికను ప్రారంభించింది. వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో అనుసంధానించి, వ్యక్తుల ఆర్థిక సామర్థ్యం, వృత్తి అభివృద్ధి,ఆదాయ అవకాశాలు, సంపదకు సంబంధించిన ధోరణులపై వ్యక్తిగతీకరించిన అవగాహనను అందించడం ఈ నివేదిక లక్ష్యమని సంస్థ తెలిపింది.వ్యక్తి జన్మకుండలి, గ్రహాల ప్రభావాలు, సంపద, ఉద్యోగం, ఆదాయం, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించి ‘అర్థ సూత్రం’ద్వారా వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తారు.సంపద యోగాలు,అనుకూలమైన ఆర్థిక కాలాలు,వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంతో పాటు వ్యక్తిగత పరిహారాలు, సూచనలను కూడా నివేదిక అందిస్తుంది.సంపదకు సంబంధించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మెలూహా తెలిపింది.సంస్థ ప్లాట్‌ఫామ్‌లోని మొత్తం ప్రశ్నల్లో సహాయపడుతుందని మెలూహా పేర్కొంది. సంప్రదాయ జ్యోతిష్యాన్ని భర్తీ చేయడం కాకుండా,౨ తీసు కురావాలని తమ ఉద్దేశమని తెలిపారు.అర్థ సూత్రం’ వ్యక్తుల సంపదకు సంబంధించిన బలాలను ,ఆర్థిక ధోరణులను అర్థం చేసుకోవడంలో సహాయపడే వ్యక్తిగత మార్గదర్శకంగా ఉపయో గపడు తుందని చెప్పారు.ప్రస్తుతం మెలూహా 190 దేశాల్లో 30 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని సంస్థ తెలిపింది. సంబంధాలు, కెరీర్, వ్యక్తిగత అభివృద్ధి, సంపద తదితర అంశాల్లో ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది.

# బిఆర్ఎస్ పార్టీ విడి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పాలంపేట(రామప్ప) సర్పంచ్,మాజీ సర్పంచ్









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 9 ( పీపుల్స్ న్యూస్)**

వెంకటాపూర్ మండలం పాలంపేట(రామప్ప) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ చల్లగుంట రాజు పాలంపేట మాజీ సర్పంచ్ గౌడ సంఘం అధ్యక్షుడు కారిపోతుల సత్యం వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విడి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుకాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు వారి సంతోషాన్ని పంచుకోగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి సీతక్కఅన్నారులిఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , టిపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి గారు,కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి వెంకటాపూర్ మండల మాజీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ జిల్లా సీనియర్ నాయకులు , యూత్ నాయకులు, మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారులి

# పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ఘన సన్మానాలు



**ఫతేనగర్:** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఫతేనగర్‌లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్ తదితరులు పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న నాయకులు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



**(కూకట్‌పల్లి )** కూకట్‌పల్లిలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 'ది అశోక గార్డెన్స్' వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ డా. కె. నరేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు..వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు, ఇతర వినోద కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించారు..ఈ సందర్భంగా డా. కె. నరేష్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ కళాశాల జీవితంలో మొదటి సంవత్సరం నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ ఎంతో అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీమతి కె.వి. లావణ్య నరేష్, ప్రిన్సిపల్ ఎస్.ఎన్. మీనాంబిక, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుటల్లో డీజీపీ పర్యటన.

- కర్రెగుటలో అభివృద్ధికి సువర్ణ అధ్యాయానికి డిజిపి అడుగులు.
- హింసకు స్వస్తి.. సమాజంలో భాగస్వామ్యం కావాలని డిజిపి సివి ఆనంద్ సందేశం.
- లొంగిపోవాలని గణపతి దంపతులకు పోలీసుల పిలుపు.
- కాకరాల సమత కి 20 లక్షల రూపాయల చెక్ అందజేత.
- పునరావాస విధానంతో ఇప్పటివరకు లొంగిపోయిన 23 మందికి రూ.2 కోట్ల వరకు సాయం.





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 10( పీపుల్స్ న్యూస్)**

ఆపరేషన్ కగార్ తో తెలంగాణ ఆంధ్ర చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న కర్రెగుట్టలను జల్లెడ పట్టిన భద్రతా బలగాల కృషి వమ్ము కాలేదు. నాడు కర్రెగుట్టల దండకారణ్యంలో తుపాకుల మోతలతో తూటాల వర్షం కురిసి రక్తమోడిన నేల నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో లొంగిన మావోయిస్టుల కంచుకోటలో నేడు అభివృద్ధికి బాటలు పడుతున్నాయి.

ఏప్రిల్ 7న కర్రెగుటలలోని సిఆర్పిఎఫ్ 39 పామూనురు బెటాలియన్ ను అప్పటి డిజిపి బి.శివధర్ రెడ్డి సందర్శించి మారుమూల ప్రాంతాల అభివృద్ధి నాంది పలికితే.. సోమవారం కర్రెగుట్టల పర్యటనకు వచ్చిన డీజీపీ సివి ఆనంద్ మరో అడుగు ముందుకు వేసి పామూనురు బెటాలియన్ ను దాటి చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి కర్రెగుటలలో శాశ్వత అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

**డీజీపి పర్యటన సాగిందిలా..బ**

డీజీపి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కర్రేగుట్టల్లో ఆయన పర్యటించారు. ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్న డిజిపి జిల్లాలోనే బస చేసి సోమవారం ఉదయం పామునూరు 39 సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపునకు చేరుకున్న ఆయన పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

అక్కడి నుంచి కర్రేగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. పామునూరు, చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి అక్కడ జెండా ఎగురవేసి, శాంతికపోతాలని గాల్లోకి వదిలారు. ఈ క్రమంలో అక్కడ పనుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పామునూరులో నివాసం ఉంటున్న గుత్తి కోయలకు బియ్యం, దుప్పట్లు అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**పునరావాస విధానాలతోనే భారీ సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటు.**

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని తెలిపారు. మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్కౌంటర్లలో మృతి చెందగా.. ప్రభుత్వం తీసుకొచ్చిన పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతం అరణ్య ప్రాంతమైనప్పటికీ అటవీశాఖతో కలిసి చూడదగ్గ ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని డీజీపీ వెల్లడించారు.

**40 ఏళ్ల మావోయిస్టు జీవితం.. జనజీవన స్రవంతిలోకి..**

దాదాపు నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో అండర్‌గ్రౌండ్‌లో కొనసాగిన సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవి, షకీలా, దుర్గా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ములుగులో డీజీపి సీవీ ఆనంద్ విలేకరుల సమావేశంలో ఆమె నేపథ్యం, పార్టీ బాధ్యతలు, కుటుంబ వివరాలు, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస సదుపాయాలను వెల్లడించారు.

**1985లో అండర్‌గ్రౌండ్‌లోకి..**

1985లో వైజాగ్ ప్రాంతంలో నక్సలైట్ కార్యకలాపాలకు ప్రభావితమైన సమత అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లినట్లు డీపిజీ తెలిపారు. అప్పటి నుంచి సుమారు 40 ఏళ్లపాటు వివిధ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీకి పనిచేశారన్నారు. హైదరాబాద్ కమిటీలో సుమారు పదేళ్లు, నల్లమలలో నాలుగేళ్లు, ఉత్తరప్రదేశ్ ఏరియా కమిటీలో రెండేళ్లు, గుజరాత్ గోల్డెన్ కారిడార్ కమిటీ'లో రెండేళ్లు, మహారాష్ట్ర ఏరియా కమిటీలో ఐదేళ్లు, కర్ణాటక--మహారాష్ట్ర ఉమ్మడి కమిటీలో పదేళ్లు పనిచేసినట్లు వివరించారు.

**పార్టీ డాక్యుమెంటేషన్‌లో కీలక పాత్ర**

సమత సాయుధ కార్యకలాపాలతో పాటు పార్టీ సిద్ధాంతపరమైన, డాక్యుమెంటేషన్ బాధ్యతలు నిర్వహించినట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ తీర్మానాలు, పార్టీ పత్రాల రూపకల్పన, సిద్ధాంతపరమైన అంశాల రచన, అనువాదాలు, మహిళా సమస్యలపై వ్యాసాల రచన, క్యాడర్‌కు అవగాహన కల్పించడం వంటి బాధ్యతలు చేపట్టారన్నారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతికి సీసీ స్టాఫ్ మెంబర్‌గా కూడా పనిచేసినట్లు సమత వెల్లడించిందన్నారు.

**కుటుంబంలోనూ మావోయిస్టు నేపథ్యం**

సమత సోదరి కాకర్ల సునీత అలియాస్ బద్రి కూడా సీనియర్ మావోయిస్టు నాయకురాలిగా పనిచేసి గత ఏడాది తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు డీజీపి తెలిపారు. మరో కజిన్ సోదరి కాకర్ల పద్మ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యకలాపాల్లో పనిచేసిందన్నారు. 2018లో అరెస్టయిన ఆమె ప్రస్తుతం బెయిల్‌పై చెన్నైలో ఉంటున్నట్లు వెల్లడించారు.సమత భర్త పటేల్ సుధాకర్‌రెడ్డి మావోయిస్టు పార్టీలో సీనియర్ క్యాడర్‌గా, మిలిటరీ కమిషన్, పార్టీ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలకంగా పనిచేసినట్లు డీజీపి తెలిపారు. 2010లో జరిగిన ఎదురుకాల్పుల్లో సుధాకర్‌రెడ్డి మృతి చెందినట్లు చెప్పారు.

**సరెండర్ క్యాడర్‌కు ప్రభుత్వం అండ**

మావోయిస్టుల పునరావాసంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తోందని డిజిపి సీవీ ఆనంద్ తెలిపారు. సరెండర్ అయిన వారికి ఆర్థిక సాయం, సామాజికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఉచిత వైద్య చికిత్స కోసం ఆరోగ్య రక్షణ కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

**ఉపాధి.. శిక్షణ.. రుణాలు**

సరెండర్ అయిన వారు గౌరవప్రదంగా జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిజిపి తెలిపారు. వృత్తి లేదా వ్యాపారం చేయాలనుకునే వారికి శిక్షణతో పాటు రుణాలు అందించి స్వయం ఉపాధికి సహకరిస్తామన్నారు. ఆరోగ్య, కేసులు లేదా ఇతర సమస్యలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. సరెండర్ అయిన వారిని పూర్తిగా జనజీవన స్రవంతిలో కలపడం పునరావాస విధానం లక్ష్యమన్నారు.

**23 మందికి రూ.2 కోట్ల వరకు సాయం**

పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది సరెండర్ అయిన మావోయిస్టులకు దాదాపు రూ.2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించినట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ, పార్టీ మెంబర్ లేదా ఇతర క్యాడర్ అనే తేడా లేకుండా సరెండర్ తర్వాత సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

**గణపతి దంపతులకు పోలీసుల పిలుపు**

మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఆయన భార్యతో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సీనియర్ నాయకత్వం హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పోలీసులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

**ములుగులోనే సమావేశం ఎందుకంటే..**

మావోయిస్టు కార్యకలాపాలకు గతంలో కీలకంగా ఉన్న ప్రాంతం కావడంతో హైదరాబాద్‌కు బదులుగా ములుగులో కార్యక్రమం నిర్వహించినట్లు డిజిపి సివి ఆనంద్ తెలిపారు. తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ మధ్య దట్టమైన అటవీ ప్రాంతం గతంలో మావోయిస్టు కార్యకలాపాలకు కారిడార్‌గా ఉండేదని, ఈ ప్రాంతంలో పర్యటించి సరెండర్ క్యాడర్‌తో నేరుగా మాట్లాడినట్లు చెప్పారు. వారి సమస్యలు, పునరావాస విధానంలోని లోపాలు, కేసుల సమస్యలను తెలుసుకున్నామని, అవసరమైతే కేంద్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.

**హింసకు స్వస్తి.. సమాజంలో భాగస్వామ్యం కావాలి**

మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచి సమాజంలో కలిసిపోవాలని డిజిపి సీవీ ఆనంద్ పిలుపునిచ్చారు. సరెండర్ అయిన వారు తిరిగి అండర్‌గ్రౌండ్ బాట పట్టకుండా కుటుంబాలతో కలిసి గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయడమే ప్రభుత్వ పునరావాస విధానం లక్ష్యమన్నారు.

"సరెండర్ అయిన వారికి ఏ సహాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉపాధి, శిక్షణ, రుణాలు, ఆరోగ్య సమస్యలకు వైద్య సాయం అందిస్తాం. వారు సాధారణ పౌరులుగా జీవించాలన్నదే మా ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు.

కర్రెగుట్టలో పర్యటనలో డిజిపి సివి ఆనంద్ తో పాటు మల్టీజెన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, సిఆర్పిఎఫ్ ఎడిజి విక్రమ్ సింగ్, ఇంటెలిజెన్స్ ఎస్పి సింధు శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనా, ఏ ఎస్ పి మనన్ భట్ ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు

**కొల్లాపూర్/ అచ్చంపేట టౌన్/ కల్వకుర్తి, ఆగ స్టు 10 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలం భిస్తున్న కార్మిక, రైతు, ప్రజా



వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వా మపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ని రసన చేపట్టారు. కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆ ర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రా స్తారోకో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ కేంద్రంలో మో దీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యుల పొట్టకొట్టి కార్పొరేట్ సం స్థలకు పెద్దపీట వేస్తున్నదని దుయ్యబట్టారు. కా ర్మికులకు నష్టం చేకూర్చే 4 లేబర్ కోడ్‌లను వెం టనే రద్దు చేసి, పాత కార్మిక చట్టాలనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. అమెరి కాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుని విదేశీ దిగు మతులను స్వేచ్ఛగా అనుమతించడం వల్ల దేశీ య రైతాంగం తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యల కు పాల్పడుతోందని ఆం దోళన వ్యక్తం చేశారు. రా స్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి శివవ ర్మ, సీపీఎం పట్టణ కార్యదర్శి సలీం, ప్రజా సం ఘాల నాయకులు సీ ఐటీయూ, యూటీఎఫ్ ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళవారం, ఆగస్టు 11, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సైబరాబాద్ కమిషనరేట్:క్రైమ్ బ్యూరో ఆగస్టు 10 (పీపుల్స్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ కు చెందిన పి. అభినయ్ ( 30 ) హఫీజ్‌పేట్ నుండి గచ్చిబౌలి వైపు .(ఏపీ 40 హెచ్వ్యూ 0555 ) గల ఒక థార్ వాహనంపై వెళుతుండగా కొండాపూర్ ఆర్టీఓ కార్యాలయం సమీపంలో వనపర్తి జిల్లా , పెద్దమండడి, వీరయ్యపేట గ్రామానికి చెందిన డ్రైవర్ చల్లా శివ కుమార్ ( 30) అతని తండ్రి చల్లా శ్రీనివాస్ (50) (టీజీ 32 4957 ) గల ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో వెనుక కూర్చున్న చల్ల శ్రీనివాసులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించారు. మృతుడిని ప్రాథమిక వైద్య చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనదారుడు శివకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి, అతడిని వైద్య చికిత్స కోసం తరలించారు. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు ప్రారంభించారు. నిందితుడు అభినయ్ మద్యం మత్తులో ఉన్నాడు.

# ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో పనులు - హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ప్రజారవాణాకు సంబంధించి మరో కీలక ప్రాజెక్టు పనులు కొనసాగనున్నాయి. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో పనులకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మెట్రోలైన్ పరిధిలో భూసేకరణను నిలిపిస్తూ గతేడాది జనవరిలో ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే భూసేకరణ ప్రక్రియ, పునరావాసం, పునర్నిర్మాణం పథకం అమలు, విధివిధానాలను తుది విచారణలో తేలుస్తామని పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియలో భాగంగా కేవలం ఒక వైపే ఎక్కువగా భూమిని సేకరించడాన్ని సవాలు చేస్తూ మహమ్మద్ అబ్దుల్ రహూఫ్ మరో ఏడుగురు గతంలో హైకోర్టులో పిటిషన్ వేశారు.

భూసేకరణలో వివక్ష : భూసేకరణపై దాఖలైన పిటిషన్?పై విచారించిన సింగిల్ జడ్జి జనవరిలో స్టే ఇవ్వగా దాన్ని ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిష్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విచారణ చేపట్టారు. రెండు, మూడు తరాలుగా వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ప్రభావం పడుతుందని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కుడివైపు 10 నుంచి 12, ఎడమవైపు 20 నుంచి 30 అడుగులు భూసేకరణ చేపట్టడం వివక్ష చూపడమేనన్నారు. 30 శాతం మంది వ్యాపారాలు ఎడమ వైపునే ఉన్నాయని ధర్మాసనానికి తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో చదరపు గజం రూ.3 నుంచి రూ.4 లక్షలు పలుకుతుండగా భూసేకరణ అధికారి కేవలం రూ.28 వేల నుంచి రూ.81 వేల వరకే ధర నిర్ణయించారన్నారు.

ఆర్? అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించామన్న ఏజీ : నోటిఫికేషన్ జారీతోపాటు సమ్మతి అంగీకార నోటిఫికేషన్ జారీ చేసినట్లు అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. ఇందులో భాగంగా కొంత మంది అంగీకారం తెలిపారన్నారు. పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్? అండ్ ఆర్) కింద పరిహారంగా రూ.12.04 లక్షలు ఒక్కో కుటుంబానికి కేటాయించగా వ్యాపారాలు, అద్దె తదితరాలకు మరో రూ.6 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి కొత్త రహదారుల నిర్మాణం ఇప్పటికే ఉన్న రోడ్డు విస్తరణ వంటివాటిని నిర్ణయించాల్సింది నిపుణులేనని సుప్రీం కోర్టు తేల్చి చెప్పిందన్నారు.

ఇవన్నీ అధికారుల పరిధిలోకి వస్తాయి : ప్రస్తుత మెట్రో రైల్వేలైన్ ఆలైన్మెంట్, భూసేకరణ తదితర ప్రక్రియలన్నీ నిపుణులతో సమగ్ర సర్వే నిర్వహించిన తరువాతే అధికారులు నిర్ణయించగలరని జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ వెల్లడించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, సాధ్యత, ఆచరణీయత గురించి చెప్పడానికి న్యాయస్థానాలకు తగిన సామర్థ్యం ఉండదని, ఇవన్నీ అధికారుల పరిధిలోనివేనని అన్నారు. ఇలాంటి వ్యవహారాల్లో న్యాయ సమీక్ష పరిధి పరిమితమని, అధికారుల నిర్ణయం ఏకపక్షంగా, దురుద్దేశంతో రాజ్యాంగ చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించినపుడే కోర్టులు జోక్యం చేసుకుంటాయని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

ఇక పనులు కొనసాగించవచ్చు : రైల్వే ప్రాజెక్టును ఈ మార్గంలో అమలు చేయపోతే ప్రతికూలంగా మారుతుందని, పౌరులు సమీకృత ప్రజా రవాణా సౌకర్యాన్ని కోల్పోతారని న్యాయమూర్తి పేర్కొన్నారు. మెట్రోరైల్వే లైన్ల అనుసంధాన ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరం ఉందని, అందువల్ల దీన్ని నిలిపివేయడంతో ప్రజాప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ నేపథ్యంలో గతేడాది జనవరి 1న ఇచ్చిన స్టేను ఎత్తేస్తున్నామన్నారు. భూసేకరణ, పరిహారం, పునర్నిర్మాణం అంశాలపై తుది విచారణలో తేలుస్తామన్నారు. అధికారులు చట్టబద్ధంగా భూసేకరణ ప్రక్రియతోపాటు మెట్రో పనులను కొనసాగించవచ్చంటూ జస్టిస్ స్పష్టం చేశారు.

# చాదర్‌ఘాట్-మలక్‌పేట మార్గంలో ప్రయాణికులకు నరకం

**హైదరాబాద్:** ఆ మార్గంలో బస్సెక్కి వెళ్లినా, సొంత వాహనంలో ప్రయాణించినా మీ జీవితకాలంలో ఓ గంట సమయాన్ని వృథాగా వదులుకోవాల్సిందే. హైదరాబాద్‌లోని జాతీయ రహదారి-65పై ఉన్న చాదర్‌ఘాట్-మలక్‌పేట ప్రాంతంలో ఇరుకైన రహదారి కారణంగా ప్రయాణికులు, వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. ఆర్?యూబీ దాటేందుకు ఉదయం, సాయంత్రం ఓ యుద్ధమే చేయాల్సి వస్తోంది. అక్కడి పరిస్థితులపై ఈటీవీ ప్రత్యేకంగా ఆపరేషన్ చాదర్‌ఘాట్ డ్రైవ్ చేపట్టింది.



పాలకులు కన్నెత్తి చూడటం లేదు! : తెలంగాణ రాష్ట్ర రాజధానిలోనే అత్యంత రద్దీగా ఉండే మార్గం చాదర్‌ఘాట్. పాతబస్తీ సహా కొత్త నగరంలోని ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రాలు, ఆస్పత్రులు, విద్యా సంస్థలు, ఎంజీబీఎస్?తో అనుసంధానమై ఉంది. అలాంటి రహదారి రోజురోజుకు నరకంగా మారుతుంటే ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. సమస్య తెలిసినా కారణాలు కళ్లముందే కనిపిస్తున్నా పాలకులు కన్నెత్తి చూడటం లేదని విమర్శిస్తున్నారు."ఆఫీస్‌కు అరగంటలో వెళ్లాల్సింది గంట సమయం పడుతుంది. రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేదు. ఎల్‌బీనగర్ టూ ఖైరతాబాద్? రహదారిలో రోజూ 9 గంటల నుంచి 10 గంటల మధ్య ట్రాఫిక్ జాం ఎక్కువగా ఉంటుంది. వర్షాల సమయంలో ఈ దారిలో ప్రయాణించాలంటే గంటన్నర సమయం పడుతుంది. వరద ఎక్కువగా వచ్చి నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్? అధికారులు వెళ్లాలని చెబుతారు. కానీ ముందున్న వారు వెళ్లంది వెనుకున్న వారు ఎలా వెళతారు. ప్రభుత్వం ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి" - వాహనదారులు

ట్రాఫిక్‌ను నియంత్రించలేకపోతున్న పోలీసులు : చాదర్‌ఘాట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం పోలీసు సిబ్బందికి సవాల్‌గా మారుతోంది. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విపరీతంగా వాహనాల రద్దీ పెరుగుతుండటంతో తీవ్రంగా శ్రమిస్తున్నారు. సుమారు 25 మంది విధుల్లో ఉన్నా ట్రాఫిక్‌ను నియంత్రించలేకపోతున్నారు. కొత్తగా నిర్మించిన మరో ఆర్?యూబీ వద్ద నిత్యం పహారా కాయాల్సిన పరిస్థితి నెలకొంది. అయినా సరే వాహబఫర్‌జోన్ సహా అన్ని అంశాలను పరిగణిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే డిజైన్ పూర్తి అవుతుందని చెప్పారు. మా ఎంపీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్తాం. ప్రాజెక్టు మంజూరు చేసేలా చూస్తాం


# 'గుప్త నిధుల' పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు

**అమాయకులను నమ్మించి మోసగిస్తున్న ఒక ముఠా అరెస్టు**






**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ,ఆగస్టు 10 (పీపుల్స్ న్యూస్):** 'గుప్త నిధుల' పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఇళ్ల కింద గుప్త నిధులు ఉన్నాయంటూ అమాయకులను నమ్మించి మోసగిస్తున్న ఒక ముఠాను రాజేంద్రనగర్ పోలీసుల భాగస్వామ్యంతో శంషాబాద్ జోన్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, విజయవంతంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు (04) నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి పలు వాహనాలను మరియు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....... ప్రధాన నిందితుడు గుడిమల్కాపూర్ చెందిన మహ్మద్ మునావర్ చదువు పూర్తయిన తర్వాత కార్ల డెంటింగ్ , పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, వచ్చే ఆదాయం కుటుంబ ఖర్చులకు సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒక కుట్ర పన్నుతాడు. ఇళ్ల కింద పూడ్చిపెట్టిన గుప్త నిధులను బయటకు తీసే ప్రత్యేక విద్య తనకు వచ్చు అని ప్రచారం చేసుకుంటూ




అమాయకులను మోసం చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో మునావర్ తన స్నేహితులైన ఫర్హాన్ నగర్ కు చెందిన సయ్యద్ అలీ అష్రఫ్ (40) , బాలాజీ నగర్ కు చెందిన మహ్మద్ హాజీ (25), యాదగిరిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సల్మాన్ (29) లను సంప్రదించి తన పథకాన్ని వివరించాడు. ఈ అక్రమ మార్గంలో సులభంగా డబ్బు సంపాదించవచ్చని భావించిన వారు కూడా ఇందుకు అంగీకరించారు. ఆ తర్వాత, నిందితులు అమాయక ప్రజలను సమీపించి, తమకు ప్రత్యేక శక్తులు ఉన్నాయని, వారి నివాస స్థలాల కింద భూమిలో గుప్త నిధులు ఉన్నాయని నమ్మించేవారు. వారు సూచించిన ప్రదేశంలో గుంత తీసిన తర్వాత, ముందే సిద్ధం చేసుకున్న బొగ్గు , నకిలీ బంగారు నాణేలు ఉన్న సంచిని రహస్యంగా అందులో ఉంచేవారు. ఆ తర్వాత, పూజలు చేసి, ఆ బొగ్గు బంగారంగా మారడానికి కొంత సమయం పడుతుందని చెప్పి నిందితులు అక్కడ నుండి పరారయ్యేవారు. ఈ ముఠా వివిధ ప్రాంతాల్లో దాదాపు 11 మందిని మోసం చేసి, సుమారు రూ. 1 కోటి వరకు వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయి. 02 కార్లు, 01 ఆటో రిక్షా, 02 మోటార్ సైకిళ్లు, 04 సెల్ ఫోన్లు, 25 నకిలీ (బంగారు పూత పూసిన) నాణేలు, 6 కేజీల బొగ్గు, 4 కేజీల మట్టి, పూజా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 916/2026, బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలకు విజ్ఞప్తి:ఇటీవలి కాలంలో కొందరు కేటుగాళ్లు వీధులు, గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతూ కొన్ని ప్రాంతాల్లో గుప్త నిధులు ఉన్నాయని, వాటిని తీసి ఇస్తామని చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. కాబట్టి, సదరు మోసగాళ్లను, వారి మాటలను నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా ఇటువంటి అక్రమ లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. హైదరాబాద్ సిటీ శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ కె. రవి, సబ్‌ఇన్స్‌పెక్టర్లు కె. మన్సూర్ అలీ, నర్సింగరావు, ఎస్. శేషు, ఇతర టాస్క్‌ఫోర్స్ సిబ్బంది , రాజేంద్రనగర్ పోలీసుల సమన్వయంతో ఈ ముఠాను పట్టుకున్నారు.

# కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలి

## - కార్మిక సంఘాల డిమాండ్





**వనపర్తి, ఆగస్టు 10 (పీపుల్స్ న్యూస్) :** కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలని ఎఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ లో ఎఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ,, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులకు కార్మిక సంఘాల నాయకులు మధ్య తోపులాట జరిగింది అనంతరం కార్మిక సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మిక సంఘాల నాయకులను విడుదల చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు చేరుకొని నినాదాలు చేశారు, పోలీసులు సొంత పూచీకత్ పై కార్మిక సంఘాల నేతలను విడుదల చేశారు, ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎన్. రమేష్,మండ్ల రాజు,టీయూసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్మయ్య, అరుణ్ కుమార్, ఏఐకేస్ జిల్లా కార్యదర్శి రాబట్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ ఆచారి జిల్లా ఉపాధ్యక్షులు జి ఎస్ గోపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, మేకల ఆంజనేయులు తెలంగాణ ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజన్న, వెంకటయ్యలు మాట్లాడుతూ కార్పొరేట్ల ఆక్రమణకు, న్యాయమైన వేతనాలను తిరస్కరించడానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతుల ఐక్యతను చాటాలన్నారు. అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు హామీ కల్పించడంతో పాటూ, సిటు ప్లస్ 50 శాతం ఫార్ములాతో లెక్కించిన మేరకు పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను ఇచ్చేందుకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా తిరస్కరించాలని, ప్రతిపాదిత విత్తన బిల్లు, 2025ను ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులందరికీ నెలకు రూ.31 వేలు చొప్పున కనీస వేతనం చెల్లించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ)ని పునరుద్ధరించి, 200 రోజుల పని దినాలు, రోజుకు రూ.700 దినసరి వేతనం అమల్జేయాలి.సార్వత్రిక సామాజిక భద్రత ఫించను నెలకు రూ.10 వేలు చొప్పున అందజేయాలన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాతో అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని ప్రమాదంలోకి నెట్టేసేలా అమెరికాతో చేసుకున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ, ఆహార శుద్ధి, ఆహార ఎగుమతులు, అలాగే వ్యూహాత్మక ఎంఎస్ఎంఇ రంగాల్లో విదేశీ ప్రత్యక్ష? పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లను అనుమతించరాదు.భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ని రక్ష?ించి మరింత బలోపేతం చేయాలి.ఎఫ్‌సిఐ గోదాముల స్థానంలో అదానీ - లీప్ ఇండియా గుత్తాధిపత్యానికి తెర దించాల విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లు 2025, విత్తన బిల్లు




2025, ఎన్‌ఎఫ్ఎస్ఎ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి. సహకార సంస్థల్లో కార్పొరేట్ సంస్థల ఆక్రమణలను ఆపేయాలన్నారు. అన్నదాతల నేతృత్వంలో ప్రజాస్వామిక సహకార సంస్థలను బలోపేతం చేయాలి.సమగ్రమైన రుణ మాఫీ పథకాన్ని ప్రకటించి అప్పుల ఊబిలో నుంచి గ్రామీణ ప్రజలను గట్టెక్కించాలి. ఆత్మహత్యకు పాల్పడిన రైతుల కుటుంబాలకు రూ.25 లక్ష?ల చొప్పున పరిహారం అందజేయాలన్నారు. బలవంతపు భూసేకరణను, కార్పొరేట్ భూసమీకరణను ఎటువంటి పరిస్థితుల్లోనూ చేపట్టకూడదు.భూ సేకరణ చట్టం 2013, అటవీ హక్కుల చట్టం 2006, పీసా 1996 చట్టాల ప్రకారం భూ హక్కులను పరిరక్ష?ంచాలి. ఎరువులు, ఇంధనం, వంటగ్యాసు, పెట్రోలు, డీజిల్ ధరలను నియంత్రించాలి. సబ్సిడీలను పునరుద్ధరించాలన్నారు. రైతులందరికీ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పంటల బీమా, పశువుల బీమా కల్పించాలివాటర్‌షెడ్లను అభివృద్ధి చేసి ప్రతి పొలానికి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో పారదర్శకమైన సహాయాన్ని అందజేయాలన్నారు. ఇందుకోసం తగిన నిధులు కేటాయించాలి.విద్య కోసం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 6 శాతం నిధులు కేటాయించాలి.కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో 6 శాతం, అలాగే జిడిపిలో 3 శాతం నిధులను పరిశోధన, అభివృద్ధి రంగానికి కేటాయించాలి. ఈ కార్యక్రమం నికి సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, డి హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎంపీ ఆర్డీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎఐటీయూసి నాయకులు చిన్న కురుమన్న, శ్రీను, నరసింహ, నరేందర్,గాంధీ, పెద్ద మొగులయ్య,రిక్షా రాములు, టి యు సి ఐ నాయకులు గణేష్, పెంటయ్య దేవమ్మ,సీ రాజు, సిఐటియు నాయకులు బొబ్బిలి నిక్సన్, సూర్యవంశం రాము, బుచ్చమ్మ,ఎస్ రాజు,సునీత, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు

# మహంకాళి అమ్మవారి దయ ఎల్లప్పుడూ నగర ప్రజలపై ఉండాలి

- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్













**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 10 (పీపుల్స్ న్యూస్) :** పూర్వ కాలంలో ప్లేగు వంటి ప్రాణాంతక వ్యాధులు, వరదల నుంచి ప్రజలను కాపాడిన మహంకాళి అమ్మవారి దయ ఎల్లప్పుడూ నగర ప్రజలపై ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఆకాంక్షించారు. పాతబస్తీలోని చారిత్రాత్మక అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో ఆషాఢ బోనాల ఉత్సవాల్లో అత్యంత కీలకమైన ఘటం ఊరేగింపును హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సోమవారం ప్రారంభించారు. అంతకుముందు ఆలయాన్ని సందర్శించిన ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ విశిష్ట చరిత్ర కలిగిన అక్కన్న మాదన్న ఆలయంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు సాగే మార్గాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వ శాఖల సమన్వయంతో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.హరిబౌలిలోని అక్కన్న మాదన్న ఆల యం నుండి ప్రారంభమైన ఈ ఘటం ఊరేగింపు గౌలిపురా, లాల్ దర్వాజ, శాలిబండ మీదుగా సాగి నయాపూల్ వద్ద ముగుస్తుందని తెలిపారు.గత నెల రోజులుగా గోల్కొండ, బల్క ంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజతో పాటు నగర వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు భక్తుల సహకారంతో ప్రశాంత వాతావరణంలో, వైభవంగా ముగిశాయని తెలిపారు. ఉత్సవా లను విజయవంతం చేసిన ఆలయ ధర్మకర్తలకు, నిర్వాహకులకు, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు, భక్తులకు నగర పోలీస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమించిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ ఘటం ఉరేగింపు కార్యక్రమంలో అదనపు సీపీ క్రైమ్స్ ఎం. శ్రీనివాస్, అదనపు సీపీ లా అండ్ ఆర్డర్ తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ టాస్క్ ఫోర్స్ వైభవ్ గైక్వాడ్, డీసీపీ చార్మినార్ జోన్ ఖారే కిరణ్ ప్రభాకర్, డీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఆర్. వెంకటేశ్వర్లతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ దత్తాత్రేయ, సలహాదారు రాజారత్నం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# షభాష్ తుమ్మల"

- "అభివృద్ధి మీ అభిమతం-అదే ప్రజల మనోగతం"
- "పాలేరు నుండి పర్ణశాల వరకు అభివృద్ధే ప్రధానం"
- "సామిజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్"





**ఖమ్మం : ఆగస్టు 10 (పీపుల్స్ న్యూస్)** ఐదు శదతాబ్ధాల రాజకీయ జీవితం నలుగురు ముఖ్యమంత్రుల దెగ్గర ఇరువైసంవత్సరాల పైబడి రాష్ట్ర క్యాబ్ నెట్ లో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేసి ఇప్పటికి కొనసాగుతున్న "తుమ్మల"దేశంలో ఏకైక రాజకీయ నాయకుడిగా అరుధైన రికార్డు తుమ్మల సొంతం. మచ్చలేని రాజకీయ నాయకుడిగా, అవినీతి తన దరిదాపులోకి రానీయకుండ అభివృద్ధే తన ధేయం గా ఖమ్మం జిల్లా ను అభివృద్ధి ప్రధంలో నడుపుతున్న తుమ్మల రాష్ట్ర, జిల్లా చరిత్ర లో ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలబడే నాయకుడు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కి తన రాజకీయ జీవితం పూర్తి గా అంకితం చేసిన అరుదై న నాయకుడిగా ప్రజలు చెప్పుకొంటున్నారు. ఈ రకమైన ప్రజల మనోగతానికి, అనుకోటానికి కారణం లేకపోలేదు. ప్రజలు విశ్వసించే బలమైన కారణం ఉంది.జిల్లాలో ఎటుచూసిన రోడ్లు, జాతీయ రహదారులు, త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు, ప్రజా అవసరాలను దృష్టి లో పెట్టు కొని పాలేరు నుండి పర్ణషాలవరకు చేసిన అభివృద్ధే దీనికి కారణం శాశ్వతంగా అభివృద్ధి కి పునాదులు వేస్తు, భావితరాల మనుగడకు, వారి అవసరాలను దూరదృష్టితో ప్రణాళిక రచించడం తుమ్మల సొంతం. అందుకే తుమ్మల కు అభివృద్ధి ప్రదాతగా నామకరణం సార్ధకత అయింది. "అభివృద్ధి అంటే తుమ్మల, తుమ్మల అంటే అభివృద్ధి" అనటానికి ఖమ్మం చుట్టూ అభివృద్ధి వలయం లా విస్తరణ జరిగింది, జరుగుతుంది. దానికి నిదర్శనం పాలేరులో రిజర్వాయరు ఉండి చెంతనే చెరువు ఉన్నా చింత తప్పని రైతాంగానికి, పాలేరు నియోజకవర్గం రైతాంగానికి శాశ్వితంగా సాగునీరు, త్రాగునీరు కల్పన చేసిన అపర భగీరధుడు తుమ్మల. పాలేరులో భక్తరామదాసు ప్రాజెక్ట్ తో కూసుమంచి, తిరుమనాయపాలెం మండల రైతాంగం కళ్ళలో ఆనందం, చిరునవ్వు చూసిన తుమ్మల రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ తో మండలంలో ఉన్న 32 చెరువులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రఘునాదపాలెం చిరకాల స్వప్నం సాకారంచేసి ఆ రైతుల మొహంలో ఆనందం, చిరునవ్వు చూశారు తుమ్మల. అదేవిదంగా 350 కోట్ల ప్రభుత్వ నిధుల తో ఇంటిగ్రేటెడ్ పాటశాలకు శంకుస్థాపన చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూస్తున్నారు. ఖమ్మం మెడికల్ కాలేజీ తో పాటు ప్రపంచంలో 250 విద్యాసంస్థలు నెలకొల్పిన స్వచ్ఛంద సంస్థ స్వామి నారాయణ పాఠశాలను ఖమ్మం రప్పించిన ఘనత తుమ్మలది.తిరుమల తిరుపతి దేవస్థానం చే తెలంగాణ లో మొట్టమొదటి శ్రీవెంకటేశ్వర దేవాలం ఖమ్మంలో నెలకొల్పి దానిచే దార్మిక, ఆద్యాత్మిక, వేదపాఠశాల స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం కోసం భారినిధులతో శ్రీకారం చుట్టారు. వీటికి అనుగుణంగా ఆంధ్రా, తెలంగాణ జాతీయ రోడ్ల నిర్మాణం చేశారు. దీనిద్వార గ్రీన్ ఫీల్డ్ రోడ్ల విస్తరణ తో పాటు వివిధ ప్రాంతాలను కలుపుతు రహదారులు అనుసంధానం చేశారు. దీనికి తుమ్మల అనుభవం ఎంతగానో ఉపయోగపడింది అని చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించి అవసరాలకు అనుగుణంగా చేర్పులు మార్పులు చేసి అనుమతులతో పాటు నిధులను బారీగా మంజూరు చేపించండంలో ప్రణాళికలకు రూపకల్పన చేశారు అనడంలో ఏలాంటి సందేహం లేదు.దీనివలన అటు విజయవాడ, అమరావతి,విశాకపట్టణం, రాజమండ్రి, హైదరాబాద్ తో పాటు ఇటు వరంగల్ కోదాడ పలు ముఖ్య పట్టణాలకు సులువుగా రెండు, మూడు గంటలలో తమ ప్రాంతాలకు సురక్షితంగా చేరుకొనేలా చేసిన ఘనత తుమ్మలది.సూర్యపేట ఖమ్మం రోడ్డుతో పాటు రాజమండ్రి కి అనుసందానం లో తుమ్మల శ్రమ ఎంతగానో ఉందిలిలిఖమ్మం పట్టణ రోడ్ల విస్తరణతో పాటు ఖమ్మం పట్టణ సుందరీకరణకు అనునిత్యం ప్రణాళికలు రచిస్తు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురి కాకుండా కరకట్టకు శ్రీకారం చుట్టి భద్రాచలం వరద ముంపు నుండి శాశ్వతంగా పరస్కారం చూపినట్టు గా ఖమ్మం పట్టణం మున్నేరు వరద ముంపుకు గురికాకుండా మున్నేరు ఇరుప్రక్కల వరదనివారణ గోడల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. మున్నేరుపై సుందరీకరణతో తీగలవంతేన పూర్తి కావస్తుంది. అదేవిదంగా కైకొండాయిగూడెం యుపిహెచ్ కాలనీ ప్రజలతో పాటు గ్రానైట్ కార్మికులు ఇల్లందు రోడ్ నుండి చుట్టూ తిరిగి వెళ్ళకుండా నేరుగా శ్రీశ్రీ హోటల్ ముందు నుండి ఖమ్మం పట్టణంలోకి నేరుగా వచ్చేవిధంగా యన్ యస్ పి కెనాల్ పై బ్రడ్జీ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే అనుతులు తెచ్చి పనులు ప్రారంభించుటకు టెండర్లు ఖరారు చేస్తున్నారు. దీనివల ఇల్లందు రోడ్డు కొంత రద్ధీ తగ్గుతుంది. ప్రజలు చుట్టూ తిరిగి ఖమ్మం పట్టణం లోకి రావడం తగ్గుతుంది. ఎంతో కాలంగా అక్కడి ప్రజల చిలకాల ఆకాంక్ష నేటికి తుమ్మల అమలు చేస్తున్నందుకు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

దేశంలోనే ఫామాయిల్ సాగు తెలంగాణ నెంబర్ గా ఉండేలా, ఫామాయిల్ సాగులో రైతులకు ఆదాయం చేకూరాలని స్వయంగా తాను సాగు చేస్తూ ఫామాయిల్ సాగు విస్తరణకు విశేషమైన కృషిచేస్తున్న రైతు భాందవండు తుమ్మలగా రైతులు కొనియాడుతున్నారు.

అదేవిదంగా రానున్న రోజుల లో ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి తో పాటు యువత ఉపాది అవకాశాల కొరకు ప్రణాళిక రచించి యువత జీవనోపాదికి మార్గదర్శకులుగా నిల్వాలని కోరుకొందాం. జయహో తుమ్మల అని షభాస్ తుమ్మల అని రైతులు జై కొడుతున్న మాదిరిగా తుమ్మలను యువత జేజేలు కొట్టేలా వారి జీవితాలకు ఒక మార్గం చూపుతారని ఆశిద్ధాం.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా ఇచ్చే ప్రతిపాదన లేదు : కేంద్రం



**పాలమూరు-రంగారెడ్డి** ప్రాజెక్టుపై కేంద్రం రాజ్యసభలో కీలక ప్రకటన చేసింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా ఇచ్చే ప్రతిపాదన లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీకి వచ్చిన ప్రతిపాదనను వెనక్కి పంపినట్లు తెలిపింది. కృష్ణా జలాల వినియోగంపై పాలమూరు ప్రాజెక్టు ఆధారపడి ఉందని పేర్కొంది.మరోవైపు కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-×× విధివిధానాల్లో ఉండటంతో ఈ వ్యవహారం కోర్టు పరిధి విచారణలో ఉందని కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుపై సాంకేతిక-ఆర్థిక మదింపు సాధ్యం కాదని కేంద్ర పేర్కొంది. ఈ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయహోదా ఇవ్వాలంటే సాంకేతిక-ఆర్థిక మదింపు తప్పనిసరి అని, కోర్టు పరిధిలో ఉన్నందున ఈ ప్రాజెక్టు డీపీఆర్?ను వెనక్కి పంపినట్లు కేంద్రం ప్రకటించింది. కాంగ్రెస్? ఎంపీ రేణుకా చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చింది.ఉన్నత స్థాయి కమిటీ నియమించిన రాష్ట్రం? : మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులపై తెలంగాణ సర్కార్ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రాజెక్టుకు సంబంధించి చెల్లించే బిల్లులపై మరింత పారదర్శకంగా ముందుకెళ్తోంది. కాంట్రాక్టు ఒప్పంద నిబంధనలు, టెండర్? ప్రక్రియ, పనుల్లో జాప్యం, పెరుగుతున్న వ్యయం ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని మూడు దశాబ్దాల క్రితం జారీ చేసిన జీవో-94లో మార్పులు చేసేందుకు ఇటీవలే ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా సవరించిన అంచనాకు ఆమోదం తెలిపినా, కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో నిబంధనలు మరింత కఠినతరం చేస్తూ నిర్ణయం తీసుకొంది.గతంలో కొన్ని కారణాల వల్ల జాప్యం : పాలమూరు నుంచి రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని 7,11,15,17వ ప్యాకేజీల సవరించిన అంచనాలకు జులై 17న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. దీనివల్ల ఖజానాపై అదనంగా రూ.2,353.38 కోట్ల భారం పడింది. 2016లో ఈ నాలుగు ప్యాకేజీల పనులకు ఒప్పందం జరగ్గా, భూ సేకరణలో ఆలస్యం, ఎన్జీటీలో కేసులు తదితర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగింది. 10 ఏళ్లైనా ఇంకా పనులు పూర్తి కాలేదు. ఒప్పందం ప్రకారం జరగకపోవడంతో పెరిగిన ధరల వర్తింపు, అదనంగా పని చేయాల్సి రావడం, జీఎస్టీతో సహా పెరిగిన పన్నుల భారం వల్ల భారీగా అంచనాలు పెరిగాయి.

## నిమ్స్‌లో చిన్నారులకు ఉచిత హార్ట్ సర్జరీలు - ఈనెల 13 నుంచే ప్రారంభం






**హైదరాబాద్:**హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు శుభవార్త. ఈ నెల 13 నుంచి ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్టు నిమ్స్ ఆస్పత్రి ప్రకటించింది. లండన్?కు చెందిన వైద్యులు, పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమణ దన్నపనేని, ఇతర నిపుణుల బృందం ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా నిమ్స్‌లో ఉచితంగా ఈ గుండె శస్త్రచికిత్సలను నిర్వహిస్తున్నారు. వాక్ఇన్ విధానంలో పరీక్షలు : నిమ్స్ కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ అమరేశ్వర్ నేతృత్వంలో ఈ శస్త్రచికిత్సలను చేయనున్నారు. ఈ ఏడాది ఆగస్టు 13 నుంచి ఉచిత గుండె శస్త్రచికిత్సలు ప్రారంభం కానున్నాయని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ ప్రకటించారు. అవసరానికి తగ్గట్టుగా ప్రాధాన్యత కేటాయిస్తూ వాక్-ఇన్ విధానంలో చిన్నారులను పరీక్షిస్తామని స్పష్టం చేశారు.ఉచితంగానే శస్త్రచికిత్సలు : వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్రచికిత్స అవసరమున్న చిన్నారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా ఈ శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిమ్స్ ఆస్పత్రి సిటీ సర్జరీ కార్యాలయం మొదటి అంతస్తులో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అవసరమైన వారు 040-2348-9025 నెంబర్?కి కాల్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. వైద్య పరీక్షల నివేదికలు తప్పక తీసుకురావాలని సూచన : ఆస్పత్రికి వచ్చే ముందు చిన్నారులకు గతంలో చేయించిన వైద్య పరీక్షలని నివేదికలు ఉంటే తప్పక తీసుకురావాలని సూచించారు. అర్హత ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు ఎలాంటి ముందస్తు అపాయింట్‌మెంట్ అవసరం లేకుండా, నిర్ణీత సమయాల్లో నిమ్స్‌కు నేరుగా వచ్చి సంప్రదించవచ్చని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు.నిమ్స్? ఆసుపత్రిలో తరచుగా ఇలాంటి ఉచిత సర్జరీలు ఎన్నో జరుగుతున్నాయి. అలానే రోగులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు సైతం ఎన్నో చేస్తున్నారు. నిమ్స్?లో కఠిన శస్త్రచికిత్సలు కూడా విజయవంతంగా పూర్తి చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.

మంగళవారం, ఆగస్టు 11, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 8

# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని-చాశ్రీజూష్టు ఎబంఝుఅస అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట! ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# అగస్త్య మహర్షి ప్రతిష్ఠించిన శివలింగం- ప్రొద్దుటూరులో అరుదైన నవగ్రహ మండపం విశేషాలివే!





పరమేశ్వరుడు వెలసిన ఆలయాలలో ఎక్కువ భాగం అతి ప్రాచీన చరిత్ర కలిగినవే అయి ఉండడం విశేషం. వాస్తవానికి ఈశ్వరుడు వెలసిన ప్రతి క్షేత్రానికి ఓ కథ ఉంటుంది. కొన్ని శివాలయాలు విభిన్నమైన నిర్మాణ శైలితో ఆకట్టుకుంటాయి. అలాంటి ప్రత్యేకమైన ఓ శివాలయం ఈ కథనంలో తెలుసుకుందాం.

**అగస్త్యేశ్వరాలయం**

వైఎస్?ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరాలయం చాలా ప్రాచీనమైనది. అతి ప్రాచీన ఈ శివలింగాన్ని అగస్త్య మహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయాన్ని 8వ శతాబ్దంలో చోళుల కాలంలో, అప్పటి పాలకుడైన నంది చోళుడు నిర్మించినట్లుగా ఆలయంలో శాసనాల ద్వారా తెలుస్తోంది. అటు తర్వాత 15వ శతాబ్దంలో విజయనగర సేనాని నరస నాయకుడు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశాడు. ఈ ఆలయం నాలుగు ద్వారాలతో, అరుదైన శిల్పకళతో, ప్రత్యేక పూజా విధానాలతో ప్రసిద్ధి చెందింది.

**స్థల పురాణం**

పరమేశ్వరుని ఆజ్ఞ ప్రకారం కాశీ నుంచి దక్షిణ భారతానికి బయల్దేరిన అగస్త్య మహర్షి, తన దక్షిణదేశ యాత్రలో భాగంగా అనేక ప్రాంతాల్లో శివలింగాలను ప్రతిష్ఠించాడు. అందుకో ఈ ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర లింగం కూడా ఒకటి.

ఆకట్టుకునే ఆలయ నిర్మాణ శైలి

అగస్త్యేశ్వరాలయం 140 అడుగుల పొడవు, 120 అడుగుల వెడల్పు కలిగి నలుదిక్కులా నాలుగు ద్వారాలతో ఉంటుంది. ఇక్కడ ప్రధాన దైవం అగస్త్యేశ్వర స్వామి కాగా, దేవేరి రాజరాజేశ్వరీ దేవి. ఆలయ పునరుద్ధరణలో భాగంగా పశ్చిమాన ఉన్న రాజగోపురంపై అయిదు బంగారు కలశాలను ప్రతిష్ఠించారు. తూర్పున కూడా మరో రాజగోపురం ఉంటుంది. ఉత్తర దక్షిణ రాజగోపురాలపై కూడా బంగారు కలశాలను దర్శించవచ్చు.

ఆలయ విశేషాలు

ఇక్కడ అగస్త్యేశ్వర స్వామి ఆలయంతో పాటు భ్రమర లింగేశ్వర, సుందరేశ్వర, కోదండరామ ఆలయాలు కూడా వెలసి ఉన్నాయి. అలాగే ప్రత్యేక నవగ్రహ మండపం ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీదేవికి విడివిడిగా ఆలయాలున్నప్పటికీ రెండు ఆలయాలను కలిపే మండపం మాత్రం ఒకటే ఉండడం విశేషం. గర్భాలయంలో అగస్త్యేశ్వర స్వామితో పాటు వీరభద్ర, వినాయక, కార్తికేయ సన్నిధులు ఉన్నాయి. ఇక్కడ కార్తికేయుడు నెమలి వాహనంపై ఉండడం విశేషం.

అరుదైన నవగ్రహ మండపాలు

అగస్త్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న నవగ్రహ మండపాలు సాధారణంగా ఇతర ఆలయాల్లో ఉండే మాదిరిగా కాకుండా ప్రత్యేకంగా ఉంటాయి. విలక్షమైన ఇలాంటి నవగ్రహ మూర్తులను ఒక్క కర్ణాటకలో రాష్ట్రంలోనే చూడవచ్చునని అంటారు.

వీరభద్రమూర్తి

అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో వెలసి ఉన్న వీరభద్ర స్వామి సమభంగ నిల్చుని దర్శనమిస్తాడు. ఈ స్వామి కాళ్ల కింద మేక తల ఉండడం విశేషం.

రససిద్ధి గంటలు

గర్భాలయంలో వెలసి ఉన్న అగస్త్యేశ్వర స్వామి లింగంపై రససిద్ధికి సంబంధించిన గంటలు ఉండటం విశేషం. ఇది చాలా అరుదైన విశేషం.

**సత్కవులతో సంబంధం**

తెలుగునాట వెలసి ఉన్న కొన్ని ఆలయాలతో కవులకు మంచి సంబంధం ఉంటుంది. కృష్ణాజిల్లా శ్రీకాకుళంలోని ఆంధ్రవిష్ణువు ఆలయంలో శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద రచించాడని అంటారు. అలాగే ఈ ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి ఓ కవికి కూడా సంబంధం ఉన్నట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ క్షేత్ర మహిమకు ముగ్ధుడైన 20 వ శతాబ్దపు కవి సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు తమ గేయకావ్యం 'శివతాండవాన్ని' ఇక్కడే రచించినట్లుగా ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఇందుకు జ్ఞాపకార్థంగా ఆ మహాకవికి ఒక స్మారక చిహ్నాన్ని కూడా ఏర్పాటు చేయడం ఆలయ విశిష్టతకు అద్దం పడుతుంది.

ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయ సందర్శన వల్ల దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు వెలసి ఉన్న అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి చేరుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి.

మనం కూడా అగస్త్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి శివానుగ్రహాన్ని పొందుదాం.

ఓం నమః శివాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి

# పిల్లల జీవితంలో మొదటి ఐదేళ్లు ఎంతో కీలకం : యూనిసెఫ్

"బిడ్డకు మొదటి ఐదేళ్లు ఎంతో కీలకం. ఈ సమయంలో పిల్లల మేథో వికాసం, ఎదుగుదల, బలమైన వికాసానికి పునాది పడుతుంది. ఎందుకంటే, తొలి 1000 రోజుల్లో మెదడు ప్రతి సెకనుకు 10 లక్షల న్యూరాన్ల అనుసంధానాలు ఏర్పరుస్తుంది. పిల్లలకు సరైన ఆరోగ్యం, సంరక్షణ, పోషకాహారం ఉన్నప్పుడే నేర్చుకోవడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుంది. మానసిక స్థిరాత్వాన్ని పెంపొందించుకునే సామర్థ్యాన్ని కల్పించడంలో పేరెంట్స్?దే అత్యంత ముఖ్యమైన బాధ్యత" అని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సరైన సంబంధాలు లేకపోవడం, పర్యవేక్షణ, భాగస్వామ్యం లోపిస్తే.. పిల్లల మానసిక ప్రవర్తన, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెదడు అభివృద్ధిపై ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. తల్లిదండ్రులు ఇచ్చే ప్రతి కౌగిలింత, ముద్దు, గోరుముద్దలు, ఆటలు, పాటలు, గడిపే సమయం పిల్లల్లో మానసిక, శారీరక అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో తొలి ఐదేళ్లు పిల్లలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ప్రారంభ బాల్య వికాసం, పాజిటివ్ పేరెంటింగ్ పేరిట యునిసెఫ్ సూచనలు చేసింది. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!తొలి 6 నెలలు తల్లిపాలు పట్టాలట. తద్వారా చిన్నారికి సరైన పోషకాలు



అందుతాయంటున్నారు నిపుణులు.

స్పర్శ ప్రాముఖ్యతను తెలుసుకోనివ్వాలట. వస్తువులను ముట్టుకోనివ్వాలట. తరచుగా పిల్లల్ని దగ్గరగా తీసుకోవాలని చెబుతున్నారు.

పిల్లల ఎదుగుదలకు అవసరమైన టీకాలు తప్పనిసరి వేయించాలని సూచిస్తున్నారు.పిల్లల కళ్లలోకి చూస్తూ నవ్వాల. వారి చేసే శబ్దాలు గమనిస్తూ మాతృభాషలో మాట్లాడాలని తెలియజేస్తున్నారు. చిన్నారులు చేసే పనులను ప్రోత్సహించాలట. కథలు చెప్పాలట.

తరచూ బయటి ప్రదేశాలకు తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. చుట్టూ ఉన్న వస్తువులు, పక్షులు, ఇతరత్రా వాటిని చూపిస్తూ పేర్లు చెప్పాలని తెలియజేస్తున్నారు.అందంగా ఉండాలంటే – ఒత్తిడికి దూరంగా ఉండాలట!

పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడాలట. వారి మాటలు వినాలంటున్నారు నిపుణులు. అప్పుడు తమకు విలువ ఇస్తున్నారని, అర్థం చేసుకుంటున్నారని భావిస్తారట.నిద్రలేవడం, స్నానం చేయడం, తినడం, పడుకోవడం, ఇతర కార్యకలాపాలకు సమయాన్ని అలవాటు చేయాలని చెబుతున్నారు.పిల్లలతో కలిసి ఆడుకోవడం, పాటలు పాడటం, నృత్యాలు చేయడం చేయాలని పేర్కొంటున్నారు.

రోజుకి అరగంటకు మించి స్క్రీన్?టైమ్ ఉండకూడదట. పేరెంట్స్ పిల్లలతో కలిసి ఉన్నప్పుడు డిజిటల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.పిల్లలు ఎప్పుడు టాయిలెట్?కు వెళ్లాలో నేర్పించాలంటున్నారు.

భోజనానికి ముందు, ఆటలు ఆడుకున్న తరువాత, మరుగుదొడ్డికి వెళ్లిన తరువాత చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలని పేర్కొంటున్నారు.దగ్గర్లోని అంగన్?వాడీ, ప్లే స్కూల్స్?లో చేర్పించాలంటున్నారు నిపుణులు. తద్వారా ప్రైమరీ ఎడ్యుకేషన్?కు పునాదులు పడతాయని చెబుతున్నారు.చిన్నారుల ముందు తల్లిదండ్రులు అరవడం, కొట్టుకోవడం, తిట్టడం చేయకూడదంటున్నారు. ఇది చిన్నారులతో పాటు అందరికి మానసిక క్షోభను కలిగిస్తుందని తెలియజేస్తున్నారు.పిల్లలతో కలిసి ఆడుకోవాలట. బహిరంగ ఆటలు పిల్లల బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు.పిల్లలతో కలిసి చదవడం, మాట్లాడటం లాంటివి చేయాలని తెలియజేస్తున్నారు. వారికి కథలు చెప్పాలట. వారే సొంతంగా కథలు చెప్పేలా తీర్చిదిద్దాలని

# శివాలయంలో ఏ దిక్కున శివలింగాన్ని దర్శించాలో తెలుసా? దిక్కును బట్టి దర్శన ఫలితం!





పండుగలు, పర్వదినాల్లో, ఉత్సవాలు, వేడుకలు సమయం, కష్టసమయంలో దేవాలయానికి వెళ్లడం మన సంప్రదాయం. సాధారణంగా తక్కిన దేవాలయాల్లో మనం దర్శనం చేసుకునే విధానం, శివాలయంలో దర్శనం చేసుకునే విధానం వేరు వేరుగా ఉంటుంది. అందుకే, లయకారుడైన ఈశ్వరుని ఆలయం దర్శిస్తే అందరు దేవుళ్లని దర్శించినట్లే అని వివరించి ఉంది. ఒక్క శివాలయంలో మాత్రమే శివలింగం ఉన్న దిక్కును అనుసరించి ఫలితం ఉంటుందని అంటారు. అయితే ఏ దిక్కున ఉన్న శివలింగాన్ని దర్శిస్తే ఎలాంటి ఫలితం ఉంటుందో చూద్దాం.

ఏ దిక్కున శివలింగం దర్శనంతో ఎలాంటి ఫలితం?

శివ పురాణం ప్రకారం శివాలయంలో ఉండే శివలింగానికి మొత్తం 5 ముఖాలు ఉంటాయి. అందులో నాలుగు ముఖాలు, నాలుగు దిక్కులని చూస్తుంటే, ఐదవ ముఖం ఊర్ధ్వముఖమై అంటే ఆకాశం వైపు చూస్తున్నట్లుగా ఉంటుంది. పరమేశ్వరుని 5 ముఖాలకి, 5 పేర్లు నిర్దేశించబడ్డాయి. అందుకే శివాలయంలో ఏ దిక్కున అయినా పూజ చేయవచ్చని అంటారు.

పశ్చిమాభిముఖ శివాలయం

శివాలయాలు అన్నింటిలో అత్యంత మహిమ కలిగినది, కోరిన కోర్కెలు వెంటనే తీర్చేది, పశ్చిమాభి ముఖమైన శివాలయం. అంటే మనం గుడిలోకి ప్రవేశించగానే శివలింగం పశ్చిమం వైపు చూస్తున్నట్లుగా ఉండాలి. అలా శివలింగంకి ఎదురుగా ఉన్న ద్వారం పశ్చిమం వైపు ఉన్నా, లేదా, శివలింగం పశ్చిమం వైపు చూస్తున్నా, దానిని సద్యోజాత శివలింగం అని అంటారు. అప్పుడు మనం తప్పకుండా, అటువంటి శివలింగాన్ని చూసినప్పుడు, ఓం సద్యోజాత ముఖాయ నమః అని అనాలి. శ్రీకాళహస్తీశ్వర క్షేత్రంలో ఉన్న శివలింగం, సద్యోజాత శివలింగం.

తూర్పుకు అభిముఖ శివలింగం

శివలింగం, తూర్పు వైపుకు చూస్తూ ఉంటే, అటువంటి శివలింగాన్ని, తత్పురుష ముఖం అని అంటారు. తత్పురుష ముఖం అనేది మనల్ని తిరోదానాన్ని చేస్తూ ఉంటుంది. తిరోధానం అంటే చీకటిలో ఉంచటం. అంటే ఈ తత్పురుష శివలింగం మనల్ని మాయ చేత కప్పబడి చీకటిలో ఉంచుతుంది. ఆ మాయ కమ్మి ఉండడం చేతనే మనం అన్ని రకాల పాపాలు చేస్తూ ఉంటాం. మనల్ని రక్షించినా, శిక్షించినా, అన్ని ఆ పరమేశ్వరుడేగా! తత్పురుష శివలింగ దర్శనంతో మాయ తొలగి మోక్షానికి మార్గమం సుగమం అవుతుందని పురాణాలు చెబుతున్నాయి.

దక్షిణాభిముఖం

శివలింగం దక్షిణదిక్కుకు చూస్తున్నట్లుగా ఉంటే ఆ స్వరూపాన్ని దక్షిణామూర్తి స్వరూపమని అంటారు. ఆ ముఖాన్నే, అఘోర ముఖం అనికూడా అంటారు. ఈ అఘోర ముఖం , అగ్నిహోత్రానికి అంతటికీ, అధిష్టానం అయ్యి ఉంటుంది. ఈ సమస్త ప్రపంచాన్ని, లయం చేసే స్వరూపమే, ఈ అఘోర ముఖం. మనకు మృత్యువు పట్ల, భయం పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించేది దక్షిణామూర్తి స్వరూపం. పరిశీలించి చూస్తే చిన్న పిల్లలకు చదువు దగ్గర నుంచి, సంపదలు, మోక్షం వరకు దక్షిణా మూర్తి ఇవ్వలేని సంపద, విద్య లేనేలేదు. చదువుకు, సంపదకు, మోక్షానికి దక్షిణామూర్తే అదిష్టానం అయి ఉంటాడు. ద్యానం చేయటానికి అత్యంత మంగళకరమైన స్వరూపం, అందమైన స్వరూపం, శాంతమైన స్వరూపం దక్షిణామూర్తి స్వరూపం. శివాలయంలో తప్పకుండా దక్షిణామూర్తి ఉండి తీరాలి. అసలు, దక్షిణామూర్తి విగ్రహం లేకుండా శివాలయాలు నిర్మించకూడదని శాస్త్రం చెబుతోంది.

ఉత్తరాభిముఖం

శివలింగం ఉత్తరం వైపు చూస్తున్నట్లుగా ఉంటే ఆ స్వరూపాన్ని వామదేవ ముఖం అని అంటారు. వామదేవ ముఖం మనకు సమస్త మంగళాన్నిప్రసాదించే ముఖం. ఈ స్వరూపం సాక్షాత్తు విష్ణు స్వరూపం. శివకేశవ అభేదానికి నిదర్శనంగా ఈ వామదేవ ముఖం నిలుస్తుంది. నాలుగు దిక్కులా శివలింగ దర్శనం గురించి తెలుసుకున్నాక చివరగా శివలింగం ఆకాశం వైపు చూస్తూ ఉండే ముఖ దర్శన ఫలం గురించి తెలుసుకుందాం.

ఈశాన ముఖ దర్శన ఫలం

శివలింగం ఊర్ధ్వ ముఖంగా అంటే ఆకాశం వైపు చూస్తున్నట్లుగా ఉండే ముఖాన్ని ఈశాన ముఖం అంటారు. ఈ శివలింగాన్ని దర్శించే సమయంలో ఆకాశం వైపు చూసి 'ఓం ఈశాన ముఖాయ నమః' అని అంటూ దర్శించాలి. ఈశాన ముఖ దర్శనం, మనం మిగిలిన 4 ముఖాలని దర్సించిన తర్వతనే దర్శించాలి. అప్పుడే విఅత్యంత మంగళకరమైన స్వరూపం, అందమైన స్వరూపం, శాంతమైన స్వరూపం దక్షిణామూర్తి స్వరూపం. శివాలయంలో తశిష్ట ఫలితం అని శివపురాణంలో వివరించి ఉంది. ఆ ఈశాన ముఖమే మనకు మోక్షాన్ని ప్రసాదించేది. ఈ ఈశాన ముఖం ఆకాశానీ అధిష్టానం అయ్యి ఉంటుంది.

ఈ విధంగా ఏ దిక్కున ఉన్న శివలింగాన్ని ఆయా నియమాలతో దర్శించడం వల్ల శివాలయ దర్శనఫలం సంపూర్ణంగా లభిస్తుంది.

హర హర మహాదేవ శంభో శంకర!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- కోటి ఏడు లక్షల రూపాయలు నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీలు ప్రారంభం
- డ్రైనేజీలు గ్రామ ప్రజలు శుభ్రంగా ఉంచాలి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు





గజపతినగరం, ఆగస్టు 10,

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గజపతినగరం నియోజక వర్గం గంట్యాడ మండలం లక్కిడాం గ్రామంలో కోటి ఏడు లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు మరియు డ్రైనేజీలను సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు వాసిరెడ్డి సూరీడమ్మ, పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, పిఏసిఎస్ ఛైర్మన్ బూడి అప్పలనాయుడు, డైరెక్టర్ పరదేశి నాయుడు, పలు శాఖల పాల్గొన్నారు.

సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా ఉండటం ద్వారా వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటం జరగదన్నారు. గ్రామస్తులు సైతం వర్షాకాలంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, డ్రైనేజీలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, చెత్తాచెదారాలు వేయకూడదని సూచించారు. తద్వారా దోమలు ఉండవని, వర్షాకాలంలో సైతం వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్కిడాం గ్రామ అభివృద్ధి కోసం

# తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు

- మై టిడిపి యాప్ యూజర్స్ కు అభినందనలు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్






విజయనగరం, ఆగస్టు 10,

తెలుగుదేశం పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేక గుర్తింపు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరం మంత్రిగారి క్యాంప్ కార్యాలయం నందు గజపతినగరం నియోజకవర్గంలో మై టిడిపి యాప్ ఉపయోగించడంలో రెండవ స్థానం సాధించిన దత్తిరాజేరు మండలం, టీ బూర్జవలస కు చెందిన బెజవాడ ఈశ్వర్, ఐదవ స్థానం సాధించిన జామి మండలానికి చెందిన మట్టా జనార్దన రావు లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు అభినందించారు. వీరికి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సైకిల్ మరియు టోపీలను అందజేశారు. తెలుగుదేశం పార్టీలోని ప్రతి విభాగం వారు పార్టీ కార్యక్రమాలను, విధి విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు.

# ప్రజల దీవెనలతో ఇంటింటా తెలుగుదేశం

- అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

మంత్రి కొండపల్లి శ్రీనివాస్





గజపతినగరం, ఆగస్టు 10

ప్రజల దీవెనలతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం నియోజక వర్గం గంట్యాడ మండలం లక్కిడాం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూలు జల్లుతూ, నుదుట తిలకం దిద్దుతూ, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. గ్రామంలో పర్యటించి పలు సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి అవసరమైన మేర సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చినప్పుడు మీ సొంత బిడ్డగా ఆశీర్వదిస్తూ చూపిస్తున్న మీ ప్రేమ అభిమానాలు మనసును హత్తుకునే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో కాలువ నిర్మాణంతో పాటు, సెరిపాలెం ఆలయం వద్ద రైతుల కోసం పది లక్షల రూపాయలతో ట్రాన్స్ఫార్మర్ కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రామల అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువ మంత్రి నారా లోకేష్ గారు అనేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే తాటిపూడి జలాశయం నుండి నేరుగా రైతులకు నీరు అందించేందుకు కాలవలను పూడిక తీయించడం జరిగిందని పేర్కొన్నారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయటం కోసం పైడితల్లి నాయుడు మనవడిగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంఘం డైరెక్టర్ అల్లు విజయ్, గ్రామ మాజీ సర్పంచులు వాసిరెడ్డి సూరీడమ్మ, పవన్ కుమార్, తాటిపూడి ఛైర్మన్ కర్నెంపూడి జగన్నాథ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ గుడి అప్పలనాయుడు, డైరెక్టర్ పరదేశి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు

- ఆగస్టు 11 నుంచి 14 వరకు, ఆగస్టు 17 నుంచి 29 వరకు నిర్వహణ

... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ.



విజయవాడ: ఆగస్టు 10, 2026.

ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.జిల్లాలో ఎంపిక చేసిన స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు ఎంపిక చేయబడిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ శిబిరాలు 11.08.2026 నుంచి 14.08.2026 వరకు, 17.08.2026 నుంచి 29.08.2026 వరకు నిర్వహించబడతాయన్నారు. ప్రజలు తమ ప్రాంతానికి సమీపంలో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఆధార్‌కు సంబంధించిన అవసరమైన సేవలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రత్యేక శిబిరాలలో కొత్త ఆధార్ నమోదు, ఆధార్‌లో పేరును సరిచేయడం/ నవీకరించడం, చిరునామా మార్పు, జనన తేదీ, మొబైల్ నంబర్, బయోమెట్రిక్ వివరాల నవీకరణ చేయడం జరుగుతుందన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలన్నారు. 15 సంవత్సరాలు, అంతకంటే పైబడిన వారికి అవసరమైన బయోమెట్రిక్ నవీకరణ, ఇతర ఆధార్ సంబంధిత సవరణలు, నవీకరణ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థుల ఆధార్ సంబంధిత సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన నవీకరణలు ఉంటే ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా, సులభంగా అందించే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శిబిరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది సమన్వయం, సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సూచించారు. ఆధార్ నమోదు లేదా ఆధార్ వివరాల నవీకరణ అవసరమున్న ప్రతి పౌరుడు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు. ఆధార్ వివరాలను సక్రమంగా, తాజా సమాచారంతో ఉంచుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, ఇతర అవసరమైన సేవలను పొందడంలో ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# కీ. శే. మండలి కృష్ణా రావు చిరస్మరణీయుడు

- పురస్కార గ్రహీత నిమ్మరాజు



విజయవాడ, ఆగస్టు 10:

రాజకీయ చరిత్ర లో ముందెన్నడూ లేని రీతిలో నభూతో నభవిష్యత్ అన్న చందంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో ఏడాది పాటు ఎంతో ఘనంగా శత జయంతోత్సవాలు జరిపించుకున్న కీ శే మండలి వెంకట కృష్ణా రావు చిరస్మరణీయుడంటూ సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ప్రస్తుతించారు. దివిసీమ గాంధీ గా ఉన్నతికెక్కిన కృష్ణారావు పేరిట తాను ప్రతిష్ఠాకరమైన పురస్కారాన్ని అందుకోవటం తన 45 ఏళ్ల జర్నలిజం చరిత్రలో ఎన్నటికీ మరుపురానిదన్నారు. 1980 నుంచి కూడా మండలి కుటుంబం తో తనకు సాన్నిహిత్యం ఉందన్నారు.భావితరాలకు ఆదర్శప్రాయుడైన మండలి కృష్ణారావు జీవిత చరిత్రను ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాఠ్యాంశాలలో చేర్చేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు తెలుగు రచయితల సంఘం, ఇతర తెలుగు సంఘాలు కృషి చేయవలసిందిగా నిమ్మరాజు విజ్ఞప్తి చేశారు.తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృతి కళాశాల లో ఐదేళ్లపాటు భాషా ప్రవీణ కోర్సు పూర్తి చేసి ఆపై జర్నలిస్టుగా కొనసాగుతూనే నాలుగేళ్లపాటు జిల్లా పరిషత్.....ఇతర విద్యా సంస్థల్లో తెలుగు పండితునిగా పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా నిమ్మరాజు తెలిపారు.

# సూది కొండ సమస్యలపై ఆత్మీయ చర్చ

- "వార్డు సమస్యలు పరిష్కరించేందుకు కృషి"
- "పెన్షన్ల అర్హులకు తక్షణ న్యాయం"



పలాస

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సూది కొండ సూర్య కాలనీలోని సమస్యలు, రానున్న మున్సిపల్ ఎన్నికల పరిస్థితులపై నాయకులు ఆత్మీయంగా చర్చించారు. ఈ సమావేశంలో పలాస కాశీబుగ్గ మాజీ ఛైర్మన్ బల్ల గిరిబాబు పాల్గొని స్థానిక యువజన నాయకులు, పెద్దలతో సమస్యలపై చర్చించారు.సూది కొండ వార్డు యువజన నాయకులు సైని శివ, సీ. పాన శ్రీరాములు, పెద్దలు పైల షణ్ముఖరావు గారి ఇంట వద్ద ఈ సమావేశం జరిగింది. వార్డులో ప్రస్తుతం నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు గిరిబాబు దృష్టికి తీసుకొచ్చారు. వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపై నిలవడం, తాగునీటి సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు.పెన్షన్ల సమస్యపై చర్చ: అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు అందని వారి సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. 50 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్లు, భర్తలు కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని బల్ల గిరిబాబు హామీ ఇచ్చారు. ఎన్నికలపై చర్చ: రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వార్డులో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం గురించి కూడా చర్చించారు. ప్రజలకు మేలు చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ రోణంకి వెంకటరమణ, పెద్దలు వల్లభ వైకుంఠరావు, డి. నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు. వార్డు అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడు అరెస్టు

- 5 మద్యం సీసాల స్వాధీనం



హైదరాబాద్.: పాలకొల్లు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ శనివారం నిర్వహించిన దాడుల్లో పాలకొల్లు మండలం దిగమర్రు గ్రామానికి చెందిన బెల్ట్ షాపు నిర్వాహకుడు సిహెచ్ శేఖర్ ను అరెస్టు చేసి అతని వద్దనుండి 5 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో.. ఎస్ఐలు పి.మహేష్, జె.రఘు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్ది రామ శేషయ్య హెచ్చరించారు.

## కొత్తపల్లి బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు ఎప్పుడు?

- వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి..లేకుంటే భారీ ధర్నా
- ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి:పద్మా దేవేందర్‌రెడ్డి





**పాపన్నపేట,ఆగస్టు,10,**
మెదక్--బొడ్మెట్‌పల్లి ప్రధాన మార్గంలోని కొత్తపల్లి వద్ద బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించి, వాహనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.40 కోట్లతో బ్రిడ్జి నిర్మించినప్పటికీ అప్రోచ్ రోడ్డు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.వారం రోజుల్లోగా అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.ప్రతిపక్షాలను విమర్శించడం మానుకుని ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి..

- పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే--ఐజేయూ సమావేశం
- సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి



**రామచంద్రపురం ఆగస్టు 10:(**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ఏఎంసీడైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**చేగుంట, ఆగస్టు 10**
చేగుంట ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్టాలిన్ నర్సింలు గారిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రజనకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, స్టాలిన్ నర్సింలు రైతులకు, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, ఏఎంసీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు, మొజామిల్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా జాతీయ జెండా... ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి

- ఆగస్టు 10 నుంచి 15 వరకు Partners in Nation Building -- #AneNenuµ’ కార్యక్రమం
- 2047 లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడికీ భాగస్వామ్యం
- దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి
- “అనే నేను” కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలి

.... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



Indicative Script (Telugu)

> (పేరు )-------------------------------- అనే నేను ప్రస్తుతం------------------------ పనిచేస్తున్నాను. ముందుగా మీకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధి చూశాం.
>
> ఈ ప్రయాణం ఇలా మరింత ముందుకు వెళ్ళాలంటే ప్రతి ఒక్కరం ఒక విజన్ తో పనిచేయాలి.
>
> ఒక సగటు పౌరుడిగా నేను------------------------ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాను. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా నేను ఈ రోజు నుంచే నా విజన్ కోసం పనిచేస్తాను. మరి మీరు.................................

**విజయవాడ: ఆగస్టు 10, 2026.**
దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడినీ భాగస్వామిగా చేస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకుకార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు.స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తిచేసుకుని 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న” కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం అనేది ప్రభుత్వం ఒక్కదాని బాధ్యత కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం, బాధ్యత, కృషితోనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. “అనే నేను” కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడు దేశ నిర్మాణంలో తాను చేయగలిగే ఒక మంచి పనిని లేదా కృషిని సంకల్పంగా స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. “దేశం కోసం నేను... నా వంతు కృషి చేస్తాను” అనే స్ఫూర్తితో ప్రజలు తమ బాధ్యతను చాటేలా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు, అధికారులు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, ప్రముఖులు తదితరులు తమ దేశభక్తి, దేశ నిర్మాణంపై తమ ఆలోచనలు, భవిష్యత్ లక్ష్యాలను ప్రతిబింబించేలా 30 సెకన్ల “అనే నేను” వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని తెలిపారు. “అనే నేను” వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసే సమయంలోఅనే హ్యాష్‌ట్యాగ్‌లను తప్పనిసరిగా ఉపయోగించాలని, అలాగే ను ట్యాగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి బాధ్యత, ఆశయం, దృక్పథం ప్రజలకు తెలియజేయడంతో పాటు యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ప్రజా భాగస్వామ్య స్ఫూర్తిని మరింత పెంపొందించాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. జాతీయ జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడేలా చేసి, ప్రతి ఇంటినీ జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలపాలని కోరారు. పంద్రాగస్టు వేడుకలను కేవలం ఉత్సవంగా కాకుండా దేశభక్తి, జాతీయ ఐక్యత, బాధ్యత, దేశ నిర్మాణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే సందర్భంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో “అనే నేను” కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను చురుకుగా భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలు, దేశం పట్ల తమ ఆకాంక్షలు, దేశ నిర్మాణంలో తాము చేయాలనుకుంటున్న కృషి గురించి తెలియజేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజలు, అధికారులు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజా భాగస్వామ్య స్ఫూర్తితో విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. “దేశం కోసం నేను... నా వంతు కృషి చేస్తాను” అనే సంకల్పంతో ప్రతి పౌరుడు ముందుకు రావాలని, ఇంటింటా జాతీయ జెండా ఎగురవేస్తూ ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రజలకు భరోసాగా నిలవాలి

- పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి
- సత్వర, నాణ్యమైన పరిష్కారమే ప్రజల సంతృప్తికి కొలమానం
- ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు

....జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ







**విజయవాడ: ఆగస్టు 10, 2026.**
ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకంతో పీజీఆర్ఎస్ ద్వారా తెలియజేస్తున్నందున, ప్రతి అర్జీని తమ సొంత సమస్యగా భావించి సత్వర, నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న, ఇప్పటికే పరిష్కరించిన పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా ఫిర్యాదుల పరిష్కార పురోగతిని కలెక్టర్ పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత వారం నుంచి పెండింగ్‌లో ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి క్లోజ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి సమస్యకు మూలకారణాన్ని గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, ఫిర్యాదుదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి సంబంధం ఉన్న వ్యక్తులను ఒకచోట కూర్చోబెట్టి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాస్తవ పరిస్థితులను గుర్తించి వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతమయ్యే పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించబడిందనే విషయాన్ని కేవలం అధికారిక ప్రక్రియగా చూడకుండా, ఫిర్యాదుదారుడు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితులు ఉన్నప్పుడు, అందుకు గల కారణాలను ఫిర్యాదుదారులకు స్పష్టంగా వివరించి, తదుపరి తీసుకునే చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఎరువుల సరఫరా, పంటల మార్పిడి, ఇంటర్‌క్రాపింగ్ తదితర అంశాలపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అర్జీదారుడితో గౌరవంగా, బాధ్యతాయుతం గా వ్యవహరించి, వారి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ హెచ్చరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచడం, నామమాత్రపు పరిష్కారాలు చూపించడం, సమస్యను పూర్తిగా పరిష్కరించకుండా అర్జీని క్లోజ్ చేయడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర, నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 178 అర్జీలను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మెలూహా నుంచి ‘అర్థ సూత్రం’

**బెంగళూరు,ఆగస్టు,10,**
బెంగళూరుకు చెందిన ఏఐ ఆధారిత జ్యోతిష్య వేదిక మెలూహా ‘అర్థ సూత్రం’ పేరుతో వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదికను ప్రారంభించింది. వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో అనుసంధానించి, వ్యక్తుల ఆర్థిక సామర్థ్యం, వృత్తి అభివృద్ధి,ఆదాయ అవకాశాలు, సంపదకు సంబంధించిన ధోరణులపై వ్యక్తిగతీకరించిన అవగాహనను అందించడం ఈ నివేదిక లక్ష్యమని సంస్థ తెలిపింది.వ్యక్తి జన్మకుండలి, గ్రహాల ప్రభావాలు, సంపద, ఉద్యోగం, ఆదాయం, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించి ‘అర్థ సూత్రం’ద్వారా వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తారు.సంపద యోగాలు,అనుకూలమైన ఆర్థిక కాలాలు,వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంతో పాటు వ్యక్తిగత పరిహారాలు, సూచనలను కూడా నివేదిక అందిస్తుంది.సంపదకు సంబంధించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మెలూహా తెలిపింది.సంస్థ ప్లాట్‌ఫామ్‌లోని మొత్తం ప్రశ్నల్లో దాదాపు 15 శాతం సంపదకు సంబంధించినవే కాగా, గత 12 నెలల్లో ఇటువంటి ప్రశ్నలు 50 శాతానికి పైగా పెరిగినట్లు చేయడంలో తమ ఏఐ సాంకేతికత సహాయపడుతుందని మెలూహా పేర్కొంది. సంప్రదాయ జ్యోతిష్యాన్ని భర్తీ చేయడం కాకుండా, వ్యక్తిగతీకరించిన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని మరింత సులభంగా అందించేందుకు ఏఐని సహాయక సాంకేతికతగా మార్గదర్శకంగా ఉపయో గపడు తుందని చెప్పారు.ప్రస్తుతం మెలూహా 190 దేశాల్లో 30 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని సంస్థ తెలిపింది. సంబంధాలు, కెరీర్, వ్యక్తిగత అభివృద్ధి, సంపద తదితర అంశాల్లో ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది.

# ఐపీఎల్ ట్రేడింగ్‌లో హార్దిక్ పాండ్యా హవా..

ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ నుంచి పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్చలు జరగలేదట. గుజరాత్ టైటాన్స్ జట్టును మొదటి సీజన్లోనే విజేతగా, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలబెట్టిన హార్దిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్‌లో మాత్రం స్థిరమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మూడు సీజన్లలో ఒకేసారి ప్లే ఆఫ్స్ చేరాడు. కానీ ఫాస్ట్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా, టీమ్‌కు మంచి బ్యాలెన్స్ తెచ్చే లీడర్‌గా ఐపీఎల్‌లో అతడికి మంచి డిమాండ్ ఉంది. అందుకే ఫ్రాంచైజీలు హార్దిక్ కోసం పోటీ పడుతున్నాయి. ముంబై ఒకవేళ ట్రేడింగ్ చేసే యోచనలో ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అక్షర్ పటేల్‌తో స్వాప్ చేసుకోవచ్చనే చర్చ సాగుతోంది. అక్షర్ రాకతో ముంబై స్పిన్ విభాగం బలపడటమే కాకుండా విదేశీ ఆల్‌రౌండర్లపై ఆధారపడటం తగ్గుతుంది. అయితే, తమ స్టార్ ఆల్‌రౌండర్‌కు ప్రతిఫలంగా అగ్రశ్రేణి భారతీయ బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే కోరాలని ముంబై భావిస్తోంది. కేకేఆర్ ఫ్రాంచైజీ కామెరూన్ గ్రీన్‌ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ రాబోయే యాషెస్ సిరీస్ దృష్ట్యా అతని లభ్యతపై అనుమానాలు ఉండటంతో ముంబై సుముఖంగా లేదు. అటు సీఎస్కే విషయానికొస్తే, నూతన ఓవర్సీస్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై నిర్ణయం తీసుకుంటామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు.




ఐపీఎల్‌లో ఒక ఆనవాయితీ ఉంది, అదేంటంటే -- ట్రేడింగ్ ద్వారా ప్రత్యర్థి జట్లను బలంగా మార్చకూడదు. పాండ్యా ఫామ్ అంత గొప్పగా ఏమీ లేనప్పటికీ, అతడు వేరే జట్టులోకి వెళ్తే ఆ జట్టు అత్యంత ప్రమాదకరంగా మారుతుందని ముంబై ఇండియన్స్‌కు తెలుసు. అందుకే వేరే జట్టును బలోపేతం చేసే కంటే, తమ జట్టుకు గరిష్ట ప్రయోజనం చేకూరే ప్రతిపాదన వస్తేనే పాండ్యాను వదులుకోవాలని ముంబై భావిస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని సీఓఈలో ఫిట్‌నెస్ సాధిస్తున్న హార్దిక్, తన భవిష్యత్తుపై ముంబై నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాడు!

# వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..




## భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు

శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్స్‌లు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్స్‌లు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీయగా.. గుర్నూర్ బ్రార్(2/37), రవీంద్ర జడేజా(2/33) రెండేసి వికెట్లు తీసారు. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని భారత్ ముందు 207 పరుగుల లక్ష్యం నమోదైంది.

# కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

**• స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్**




ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరపున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరపున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరపున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరపున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# రిషభ్ పంత్ విలక్షణ ప్రవర్తన..




భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదు. తన బ్యాటింగ్‌తోనే కాకుండా చేష్టలతోనూ అతడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. తాజాగా శ్రీలంక లెవెన్‌తో జరిగిన వార్మప్ మ్యాచులోనూ అదే జరిగింది. కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ తన బ్యాటింగ్ శైలితోనే కాక, ఫుట్‌బాల్ నైపుణ్యాలతోనూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే పెవిలియన్ చేరిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలో అత్యంత జాగ్రత్తగా ఆడాడు. ఎంతలా అంటే.. మొదటి 21 బంతుల వరకు పరుగుల ఖాతానే తెరవలేదు. ధాటిగా ఆడే పంత్ ఇలా సుదీర్ఘంగా డిఫెన్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఆశ్చర్యపోయాడు. అయితే క్రీజులో కుదురుకున్నాక పంత్ తన అసలు రూపాన్ని బయటకు తీశాడు. శ్రీలంక బౌలర్లు కేశవ నువంత, దిలుమ్ సుదీరల బౌలింగ్‌లో విరుచుకుపడుతూ మూడు భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. పంత్ సిక్సర్ల హోరును అడ్డుకోవడానికి స్పిన్నర్ సుదీర వైడ్ లెగ్ స్టంప్ దిశగా బంతులు వేయడం ప్రారంభించాడు. అయితే ఆ బంతులను వదిలేయకుండా, పంత్ తన కాళ్లతో ఫుట్‌బాల్ ప్లేయర్‌లా బంతిని వెనక్కి తన్నుతూ విన్యాసాలు చేశాడు. పంత్ చేసిన ఈ క్రేజీ పని చూసి మైదానంలోని ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించి గాలే టెస్టుకు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లు శ్రమించినప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. ఆగస్టు 15న గాలే వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

# టోబీ అల్బర్ట్ సిక్సర్ల విధ్వంసం




ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే 86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు.క్రికెట్ చరిత్రలో హర్షెల్ గిబ్స్ (2007 వన్డే వరల్డ్ కప్), యువరాజ్ సింగ్ (2007 టీ20 వరల్డ్ కప్) ఒకే ఓవర్లో 6 సిక్సర్లు కొట్టి రికార్డు సృష్టించారు. అయితే టోబీ అల్బర్ట్ రికార్డు కాస్త భిన్నమైనది. ఇతను ఒకే ఓవర్లో కాకుండా రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి ఈ వరుస 6 సిక్సర్ల ఘనతను సాధించాడు. మొదట నాంటెస్ ఓస్థుయిజెన్ వేసిన ఓవర్ చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఓలీ కిర్టీ వేసిన తదుపరి ఓవర్లోని చివరి 4 బంతులను వరుసగా సిక్సర్లుగా మలచి వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్ల మార్కును అందుకున్నాడు. టోబీ అల్బర్ట్ 21 పరుగుల వద్ద ఉన్నప్పుడు ససెక్స్ ఫీల్డర్లు అతనికి ఒక సులువైన క్యాచ్‌ను నేలపాలు చేసి లైఫ్ లైన్ ఇచ్చారు. అక్కడి నుంచి గేర్ మార్చిన టోబీ, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 37 బంతుల్లో 8 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 86 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. టోబీ అల్బర్ట్ కంటే ముందు హాంప్‌షైర్ ఓపెనర్లు అలీ ఓర్ (105), బెన్ మేస్ (109) కూడా అద్భుతమైన సెంచరీలతో రాణించారు. ఈ ముగ్గురు బ్యాటర్ల తుఫాను ఇన్నింగ్స్‌ల పుణ్యమా అని హాంప్‌షైర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 383 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ససెక్స్ జట్టు, హాంప్‌షైర్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక 332 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో హాంప్‌షైర్ జట్టు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

# కిరణ్ అబ్బవరం 'ఇంద్రపుత్ర'..

## పాన్ ఇండియా స్థాయిలో భారీ మైథలాజికల్ చిత్రం

వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యువ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళుతున్నారు. ప్రాంతీయ చిత్రాల పరిధిని దాటి పాన్ ఇండియా స్థాయిలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా 'ఇంద్రపుత్ర' అనే భారీ మైథలాజికల్ యాక్షన్ ఫాంటసీ చిత్రాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇది కిరణ్ కు 15వ చిత్రం.

ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, గతంలో సుధీర్ బాబుతో 'జటాధార' నిర్మించిన ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీకాంత్ పుప్పాల ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహించనున్నారు. ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో రాబోయే ఒక సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది తొలి భాగంగా ఉంటుందని చిత్రబృందం తెలిపింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ 2026 అక్టోబరులో ప్రారంభం కానుంది. 2027లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో కొన్ని పరాజయాలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్న కిరణ్ అబ్బవరం, ఇటీవల కాలంలో బలంగా పుంజుకున్నారు. 'కా', 'కే రాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ఆయనకు మంచి మార్కెట్‌ను అందించాయి. ఈ






విజయాలతో వచ్చిన ఆత్మవిశ్వాసంతోనే ఆయన ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ప్రస్తుతం కిరణ్ చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. తన 13వ చిత్రంగా 'రియాలిటీ' అనే సినిమాను స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి నిర్మిస్తున్న ఈ చిత్రంతో కన్నడ నటి దేవిక భట్ పరిచయమవుతున్నారు. ఈ సినిమాను 2026 డిసెంబరులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీనితో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై వీర కొగటం దర్శకత్వంలో ఓ క్రైమ్ థ్రిల్లర్‌లో కూడా కిరణ్ నటిస్తున్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉంటూనే, 'ఇంద్రపుత్ర' వంటి భారీ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో తనదైన ముద్ర వేయాలని కిరణ్ అబ్బవరం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# కొడుక్కి రామ్ చరణ్ పేరు..

## అభిమాని ప్రేమకు ఫిదా.. ఇంటికి పిలిచిన చిరంజీవి!




మెగాస్టార్ చిరంజీవి తన అభిమానులను సొంత కుటుంబ సభ్యుల్లా చూస్తారనడానికి మరో సంఘటన నిదర్శనంగా నిలిచింది. ఓ సాధారణ టెక్నీషియన్ చూపిన అభిమానానికి ముగ్ధుడై, అతడి కుటుంబాన్ని ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించి ఆశ్చర్యపరిచారు. ఈ ఆత్మీయ భేటీలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా పాల్గొనడం విశేషం. ఈ హృద్యమైన ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం చిరంజీవి 'మెగా 158' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్‌ను చిరంజీవి పలకరించారు. మాటల సందర్భంలో నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని, ఆ అభిమానంతోనే తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అని పేరు పెట్టుకున్నానని చిరంజీవితో చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించి, భావోద్వేగానికి గురయ్యారు.వెంటనే నివాస్‌ను తన కుటుంబంతో సహా ఇంటికి రావాలని ప్రేమగా ఆహ్వానించారు. మెగాస్టార్ పిలుపుతో ఆనందంలో మునిగిపోయిన నివాస్, తన కుటుంబంతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడ వారికి మరో సర్‌ప్రైజ్ ఎదురైంది. చిరంజీవితో పాటు రామ్ చరణ్ కూడా వారిని ఆప్యాయంగా పలకరించి, వారితో సమయం గడిపారు. ముఖ్యంగా చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ కాసేపు సరదాగా గడిపారు. అనంతరం నివాస్ కుటుంబంతో కలిసి చిరు, చరణ్ ఫొటోలు దిగారు.ఈ అరుదైన క్షణాలకు సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ హీరోల గొప్ప మనసును ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఓ సాధారణ అభిమానికి మెగా ఫ్యామిలీ ఇచ్చిన గౌరవం, వారి మధ్య ఉన్న బంధానికి నిదర్శనమని అంటున్నారు.

# బాబీ దర్శకత్వంలో చిరు చిత్రం..

## గెస్ట్ రోల్‌లో యంగ్ బ్యూటీ?



మెగాస్టార్ చిరంజీవి తన 158వ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం ఫిలింనగర్‌లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో యువ నటి మీనాక్షి చౌదరి ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ చిత్రంలోని ఒక పాత్ర కోసం చిత్రబృందం మీనాక్షి చౌదరితో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఆమె ఇందులో కథానాయికగా కాకుండా, ఒక కీలకమైన అతిథి పాత్రలో మాత్రమే కనిపించనున్నారని సమాచారం. ముఖ్యంగా సినిమా ద్వితీయార్ధంలో ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఉంటాయని తెలుస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాలో కథానాయిక ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో అసలు ఈ చిత్రంలో పూర్తిస్థాయి హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే అంశంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, మీనాక్షి చౌదరి చేరికపై చిత్ర యూనిట్ నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.




# ముందు కాల్చి, తర్వాతే మాట్లాడతాం..

## 'స్లమ్‌డాగ్' నుంచి టబు పవర్‌ఫుల్ గ్లింప్స్!

స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్'. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి, కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నటి టబు క్యారెక్టర్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.ఈ సినిమాలో టబు 'గౌరీ హెగ్డే' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "భయంలేని, శక్తివంతమైన, ధైర్యవంతురాలు. భారతీయ సినిమా రత్నం టబును గౌరీ హెగ్డేగా పరిచయం చేస్తున్నాం" అని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. విడుదలైన వీడియోలో టబు తన పాత్రలో ఒదిగిపోయారు. కొందరిని కొడుతూ, బెదిరిస్తూ పవర్‌ఫుల్ ఆఫీసర్‌గా కనిపించారు. "మా స్టైల్‌లో మేము ముందు కాల్చి, ఆ తర్వాత మాట్లాడతాం" అంటూ విజయ్ సేతుపతికి ఆమె చెప్పే డైలాగ్ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది. చివర్లో "గౌరీ హెగ్డే – డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్" అని ఆమె తన హోదాను వెల్లడించడం ఆకట్టుకుంది.

గతేడాది జులైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చేతిలో కత్తి, చుట్టూ డబ్బు కట్టలతో కనిపించి సినిమాపై క్యూరియాసిటీ పెంచారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్.. జేబీ మోషన్ పిక్చర్స్‌తో కలిసి జేబీ నారాయణరావు కొండ్రొళ్ల నిర్మిస్తున్నారు.

ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ దునియా విజయ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ వంటి నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అర్జున్ రెడ్డి' (నేపథ్య సంగీతం), 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.




# అమెరికా దద్దరిల్లేలా ప్లాన్

## టాక్సిక్ మెగా రిలీజ్!



రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'కేజీఎఫ్' ఊచకోత తర్వాత వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'టాక్సిక్'. ఈ సినిమా కోసం భారతీయ సినీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అమెరికాలో మైండ్ బ్లాకయ్యే రేంజ్‌లో భారీ విడుదలకు సిద్ధమవుతోంది. అక్కడ ఏకంగా 2000 పైచిలుకు స్క్రీన్లలో ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక దీంతో ఓవర్సీస్‌లో ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇది ఒక సరికొత్త రికార్డుగా నిలవబోతోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ మూవీ అమెరికా థియేటర్లలో సరికొత్త హంగామా సృష్టించబోతోంది. అక్కడి అగ్ర పంపిణీదారులు ఒక భారతీయ సినిమాకు ఈ స్థాయిలో 2,000 కంటే ఎక్కువ స్క్రీన్లు కేటాయించడం చాలా అరుదు. ఇక రాకింగ్ స్టార్ యశ్ కు ఉన్న గ్లోబల్ మేనియాని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 26న విడుదల కానున్న ఈ సినిమా అమెరికా ప్రీమియర్స్ కలెక్షన్లలో పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేలా కనిపిస్తోంది. 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాన్ని కేవలం భారతీయ భాషల్లోనే కాకుండా ఇంగ్లీష్‌తో సహా మొత్తం ఆరు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ గ్యాంగ్‌స్టర్ థ్రిల్లర్‌లో యష్ నటుడిగానే కాకుండా సహ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. అధికారం, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే కథతో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఇప్పటికే నెట్టింట ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను ఆకాశానికి ఎత్తేసింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com